RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 06 పేజీలు - 08 గురువారం 04 డిసెంబర్ 2025

## కొత్తగూడెం రైల్వే స్టేషన్‌లో బాంబు కలకలం

### - బాంబు సంచిని నోట కరిచిన కుక్క మృతి

**తొలి అక్షరం/భద్రాద్రికొత్తగూడెం,డిసెంబర్3:** కొత్తగూడెం రైల్వేస్టేషన్‌లో బాంబు పేలుడు కలకలం సృష్టించింది. గురువారం ఉదయం ఆగంతకుడు స్థానిక రైల్వేస్టేషన్ మొదటి ప్లాట్ ఫారంపై నల్ల సంచి ఉంచి వెళ్లిపోయాడు. అందులో ఏముందో ఎవరు పట్టించుకోలేదు. ఆ సంచిని వీధి కుక్క రైల్వే ట్రాక్‌పైకి నోటితో లాక్కెళ్లింది. ఆ సంచిలో ఉల్లిగడ్డ ఆకారంలో ఉన్న బాంబును కుక్క కొరింది. దీంతో భారీ శబ్దంతో బాంబు పేలుడు సంభవించింది. కుక్క అక్కడికక్కడే మృతి చెందింది. ఈ బాంబు పేలుడుతో రైల్వే స్టేషన్‌లోని ప్రయాణికులు పరుగులు తీశారు. స్థానికుల సమాచారంతో.. కొత్తగూడెం 3వ పట్టణ పోలీసులు రంగంలోకి దిగారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇంకా ఏమైనా బాంబులు ఉన్నాయా అంటూ పోలీస్ జాగిలాలతో రైల్వే స్టేషన్‌లో తనిఖీలు నిర్వహిస్తున్నారు. దర్యాప్తులో భాగంగా సమీపంలోని సీసీ కెమెరా ఫుటేజ్‌లను పోలీసులు పరిశీలిస్తున్నారు. రైల్వే స్టేషన్‌లో ఆగంతకుడు ఎటువైపు నుంచి వచ్చాడు. ఎటువెళ్లాడనే కోణంలో పోలీసులు పరిశీలిస్తున్నారు.

# త్వరలోనే మరో 40వేల ఉద్యోగాల భర్తీ

**ఇప్పటికే 60వేల ఉద్యోగాలు భర్తీ చేసాం**

**హుస్నాబాద్‌ను నిర్లక్ష్యం చేసేది లేదు**

**తెలంగాణ ఉద్యమ జ్వాలలకు కరీంనగర్ కేంద్రం**

**ఎట్టి పరిస్థితుల్లోనూ గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేస్తాం**


**బిఆర్ఎస్ కట్టిన కాళేశ్వరం ఏమయ్యిందో చూశాం**

**సమర్థులనే సర్పంచ్‌లుగా ఎన్నుకోండి**

**హుస్నాబాద్ పర్యటనలో సిఎం రేవంత్ రెడ్డి**



**తొలి అక్షరం/సిద్దిపేట,డిసెంబర్ 03 :** రాష్ట్రంలో ఉద్యోగాల భర్తీపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక ప్రకటన చేశారు. తమ ప్రభుత్వంలో ఇప్పటికే 60 వేల ఉద్యోగాలు ఇచ్చామని.. త్వరలో మరో 40 వేల ఉద్యోగాలు ఇస్తామని స్పష్టం చేశారు. రెండున్నరేళ్ల పాలన పూర్తయ్యేలోగా లక్ష ఉద్యోగాలు పూర్తి చేస్తామని పేర్కొన్నారు. బుధవారం మిగతా2లో...



## బెంగాల్‌లో సర్ సక్రమంగా సాగేలా చూడండి

### బిజెపి ఎంపిలకు మోడీ హితోక్తులు

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, 03 :** పశ్చిమబెంగాల్‌లో వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అక్కడ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ జరుగుతోంది. దాని నిర్వహణపై బెంగాల్‌కు చెందిన భాజపా ఎంపీలకు ప్రధాని నరేంద్రమోదీ కీలక సూచనలు చేశారని సమాచారం. ఆ పక్రియ సరళంగా, పారదర్శకంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. అర్హత ఉన్న ఓటర్లను చేర్చడం, అర్హత లేని వారిని తొలగించడమే దాని ఉద్దేశమని, మిగతా2లో...

## తెలంగాణ రైజింగ్‌కు ప్రధాని మోడీకి ఆహ్వానం

**రాజ్‌నాథ్ సహా పలువురు కేంద్రమంత్రులకు ఇన్విటషన్**

**భట్టితో కలసి ఆహ్వానించిన సిఎం రేవంత్**

**దేవుళ్లపై వ్యాఖ్యలను వక్రీకరించారని ఆగ్రహం**






## మూగ బాలుడిపై కుక్కల దాడి

### మెరుగైన వైద్యం అందించాలని రేవంత్ ఆదేశం



**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 03 :** హయత్‌నగర్‌లో మూగ బాలుడు ప్రేమ్ చంద్‌పై వీధి కుక్కలు దాడి చేసిన ఘటనపై ఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్పందించారు. హైదరాబాద్‌లోని ముఖ్యమంత్రి కార్యాలయంలోని అధికారులతో ఈ ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. బాలుడి పరిస్థితిపై ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కుక్కల దాడిలో మిగతా2లో...

## అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలి

**మౌలిక సదుపాయాల కల్పనలో క్రియాశీకంగా ఉండాలి**

**గ్రామస్థాయి నుంచి అభివృద్ధి కమిటీల ఏర్పాటు**

**జనసేన ముఖ్యనేతల సమావేశంలో పవన్ దిశానిర్దేశం**



**తొలి అక్షరం/మంగళగిరి,డిసెంబర్ 03 :** జనసేన పార్టీ నాయకులు, శ్రేణులు తమ పంచాయతీల నుంచి పార్లమెంట్ నియోజకవర్గం వరకు అభివృద్ధిలో భాగం కావాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు. మంగళగిరిలోని జనసేన కేంద్ర కార్యాలయంలో పార్టీ ముఖ్యనేతలతో పవన్ సమావేశం నిర్వహించారు. అనంతరం సమావేశంలో ఆయన మాట్లాడారు. తమ ప్రాంత అభివృద్ధిలో అక్కడ అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో క్రియాశీలకంగా వ్యవహరించేలా పార్టీ శ్రేణులను ముందుకు తీసుకువెళ్తామన్నారు. జనసేన పార్టీ కమిటీల నిర్మాణంలో భాగంగామన్నారు. గ్రామ స్థాయిలో అయిదుగురు మిగతా2లో...

## ఓయూలో విద్యార్థులకు పాడైన అన్నం




## భూదార్ కార్డులపై ప్రభుత్వం కీలక నిర్ణయం

**భూ భారతిని సమగ్రంగా తయారు చేశాం**

**ప్రజలు మెచ్చే విధంగా భూభారతి చట్టం**

**రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి వెల్లడి**



**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 03 :** భూదార్ కార్డులపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. భూ భారతిలో నియమ నిబంధనలు కఠినతరం చేశామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రతి చిన్న విషయానికి కోర్టుకు వెళ్లకుండా భూ భారతిని సమగ్రంగా తయారు చేశామన్నారు. 9 లక్షల ఫిర్యాదుల్లో న్యాయపర మైనవి పరిష్కరించినట్లు చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ధరణిలోని ఉన్న అనేక సీక్రెట్ లాకర్లు ఓపెన్ చేశామని తెలిపారు. భూభారతిలో చెప్పిన విధంగా భూధార్ కార్డులు సిద్ధం చేశామని, స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత వాటిని పంపిణీ చేస్తామని చెప్పారు. ఈ క్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మీడియాతో మాట్లాడి ఇందుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. భూదార్ కార్డులు సిద్ధం చేశామని.. స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత అందజేస్తామని చెప్పుకొచ్చారు. రెండో విడతలో 373 నక్షలేని గ్రామాల్లో సర్వే చేస్తామని..ఎన్నికల తర్వాత భూదార్ కార్డులు అందజేస్తామని తెలిపారు. రెండేళ్ల ప్రజా పాలనలో కేసీఆర్ హయాంలో తీసుకువచ్చిన ధరణిని బంగాళాఖాతంలో వేశామని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ధరణిలో ఉన్న అనేక సీక్రెట్ లాకర్లు మిగతా2లో...



## రియల్ వ్యాపారులకు అనుకూలంగా హిల్ట్ పాలసీ

### - కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శలు

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,డిసెంబర్ 03 :** క్షేత్రస్థాయిలో పరిశీలన చేయకుండానే తెలంగాణ ప్రభుత్వం 'హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫర్మేషన్' హిల్ట్ పాలసీని తీసుకొచ్చిందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అనుకూలంగా హిల్ట్ పాలసీ ఉందని ఆరోపించారు. దిల్లీలో మీడియాతో ఆయన మాట్లాడారు. పారిశ్రామికవాడలో పనిచేస్తున్న మిగతా2లో...



## పవన్ వ్యాఖ్యలు తెలంగాణకు వ్యతిరేకం

**తెలంగాణకు ఏనాడూ మద్దతు ఇవ్వని పవన్**

**మండిపడ్డ జాగృతి అధ్యక్షురాలు కవిత**

**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 03 :** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత తీవ్రంగా స్పందించారు. ఎల్బీనగర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడిన ఆమె, పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు తెలంగాణకు వ్యతిరేకంగా ఉన్నాయని విమర్శించారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం తమ బిడ్డలు ప్రాణత్యాగాలు చేశారని గుర్తు చేసిన కవిత, పవన్ కళ్యాణ్ మాత్రం ఆనాటి నుంచి ఇనాటి వరకు తెలంగాణకు వ్యతిరేకంగానే ఉన్నారని మండిపడ్డారు. మిగతా2లో...

## ఛత్తీస్‌గఢ్‌లో మరో ఎన్‌కౌంటర్

### - ఐదుగురు మావోలు..ఒక పోలీస్ మృతి



**తొలి అక్షరం/బీజాపూర్,డిసెంబర్ 03 :** అడవుల్లో రక్తపుటేరులు పారుతున్నాయి. కేంద్రహోంశాఖ విధించిన గడువు సమీపిస్తున్న కొద్దీ అరణ్యాలు కాల్పుల మోతతో దద్దరిల్లు తున్నాయి. బుధవారం ఉదయం ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్‌లో ఎన్‌కౌంటర్ జరిగినట్లు పోలీసులు తెలిపారు. పశ్చిమ బస్తర్ డివిజన్‌లోని అడవిలో భద్రతా సిబ్బందికి, మావోయిస్టులకు మధ్య కాల్పులు జరిగాయని అన్నారు. ఈ ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు మావోయిస్టులు, పోలీసుల డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ (డిఆర్‌జి) మరణించినట్లు తెలిపారు. మరో జవాన్‌కి గాయాల య్యాయని అన్నారు. ఎన్‌కౌంటర్ ప్రాంతం మిగతా2లో...

# తెలంగాణ రైజింగ్‌కు ప్రధాని మోడీకి ఆహ్వానం



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,డిసెంబర్ 03 :** దేశ రాజధాని దిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలసి ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అయ్యారు. భారత్ ఫ్యూచర్ సిటీలో ఈ నెల 8, 9 తేదీల్లో నిర్వహించే 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్'కు ప్రధాని మోదీని ఆహ్వానించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై ప్రధాని మోదీకి సీఎం విజ్ఞప్తి చేశారు. తులంగాణ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్-బెంగళూరు-చెన్నై బుల్లెట్ రైలు ఇవ్వాలని కోరారు. హైదరాబాద్ మెట్రో రైలు రెండోదశ విస్తరణకు అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రీజినల్ రింగ్ రోడ్డు దక్షిణ ప్రాజెక్టుకు అనుమతులు, నిధులు ఇవ్వాలని అభ్యర్థించారు. పలువురు కేంద్ర మంత్రులతో పాటు లోక్‌సభలో ప్రతి పక్ష నేత రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీలను కలిసిన సీఎం సమ్మిట్‌కు ఆహ్వానించారు. కాగా, మంగ ళవారం రాత్రి ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేను సీఎం రేవంత్‌రెడ్డి కలిసి గ్లోబల్ సమిట్‌కు రావాలని కోరారు. తరవాత సిఎం రేవంత్ మీడియాతో చిట్‌చాట్‌లో ..తెలంగాణలో పదేళ్లు తన నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభు త్వం ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. హిం దూ సమాజంలాంటిదే కాంగ్రెస్ అని డీసీసీ అధ్య క్షులకు చెప్పానని సిఎం వివరించారు. పార్టీ నేతగా ఎలా పనిచేయాలనేది వివరించే క్రమంలో చెప్పానన్నారు. జూబ్లీహిల్స్‌లో డిపాజిట్ కోల్పోవడంతో భాజపా దీన్ని వివాదం చేస్తోందని మండిపడ్డారు. పార్టీలో అంతర్గతంగా మాట్లాడిన వ్యాఖ్యలను ఎడిట్ చేసి ప్రచారం చేస్తున్నారని విపక్షాలపై మండిపడ్డారు. ఉత్తర భారతంలోనూ తనను పాపులర్ చేస్తున్నందుకు సంతోషమని వ్యాఖ్యానించారు. తాను కాంగ్రెస్ పార్టీలో అంతర్గతంగా మాట్లాడిన విషయాల్లో ముందు వెనక కట్ చేసి కొంతమంది అసత్య ప్రచారం చేస్తున్నారని సీఎం రేవంత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లు తెలంగాణలో తన నేతృత్వంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని స్పష్టం చేశారు. హిందూ దేవుళ్లు, హిందూ సమాజం లాంటిదే కాంగ్రెస్ అని కొత్తగా ఎన్నికైన తమ పార్టీ జిల్లా అధ్యక్షులకు చెప్పినట్లు వివరించారు. సమావేశంలో పార్టీ నాయకుడిగా ఎలా పనిచేయాలో తాను చెప్పినట్లు తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీజేపీ డిపాజిట్ కోల్పోవడంతో ఈ విషయాన్ని పెద్దదిగా చేసి వివాదాస్పదం చేస్తోందని ధ్వజమెత్తారు. హిందూ దేవుళ్లు మూడు కోట్ల మంది ఉన్నారని? పలు సారూప్యతలు కలిగిన దేవుళ్లు ఉన్నారని తాను చెప్పానని అన్నారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్ కూడా హిందూ సమాజం లాంటిదేనని అని పోలుస్తూ తాను వ్యాఖ్యానించానని స్పష్టత ఇచ్చారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులకు పలు కీలక అంశాలపై సీఎం రేవంత్‌రెడ్డి మంగళవారంపిసిసి సమావేశంలో దిశానిర్దేశం చేశారు. సీఎం మాట్లాడిన మాటలను కొంతమంది సోషల్ మీడియాలో వక్రీకరిం చినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ విషయంపై సీఎం క్లారిటీ ఇచ్చారు. తెలంగాణ అభివృద్ధికి సహకరించాలని ప్రధాని మోడీని కోరాను.. మీరు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గుజరాత్ రాష్ట్ర అభివృద్ధికి నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ సహకరించారని తెలిపాం.. అలాగే, రాష్ట్రానికి సంబంధించిన అంశాలపై ప్రధాని మోడీకి పలు వినతులు చేశాం.. ఆర్ఆర్ఆర్ సౌత్ ప్రాజెక్టుకు అనుమతులు, నిధులు ఇవ్వాలని ప్రధాన మంత్రిని కోరామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.ఇక, డిసెంబర్ 8, 9న హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు రావాలని ప్రధాని మోడీ, కేంద్రమ ంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అశ్విని వైష్ణవ్, మనోహర్ లాల్ ఖట్టర్, సోనియా గాంధీ, మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలకు సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆహ్వానిం చారు. అలాగే, భవిష్యత్తులో తెలంగాణ అభివృద్ధి, ఆదాయ వృద్ధి లక్ష్యంగా రూపొందించిన తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ గురించి వివరిం చిన ఆహ్వాన పత్రికను వారికి ముఖ్యమంత్రి అందజేశారు.

# అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలి

(మొదటి పేజీ తరువాయి)

సభ్యులతో కమిటీని నియమించాలని, వారు గ్రామాభివృద్ధిలో భాగమయ్యేలా చేద్దామని తెలిపారు. అదే విధంగా మండల, అసెంబ్లీ, లోక్ సభ నియోజకవర్గాల అభివృద్ధిపై ఆయా కమిటీలు దృష్టి కేంద్రీకరించేలా ముందుకు తీసుకువెళ్లాలని సూచించారు. రాష్ట్ర స్థాయి నుంచి క్షేత్ర స్థాయి వరకూ జనసేన పొందిన నామినేటెడ్ పదవుల వివరాలను పరిశీలించారు పవన్ కల్యాణ్. మిగిలిన పదవుల భర్తీపై పలు సూచనలు చేశారు. కూటమి ధర్మాన్ని అనుసరించి ముందుకు వెళ్లడంతోపాటు, పార్టీ కోసం చిత్తశుద్ధితో పని చేసినవారికి వివిధ దశల్లో గుర్తింపు, బాధ్యతలను అందించే దిశగా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. పార్టీ కమిటీల నియామకంపై పవన్ పలు సూచనలు ఇచ్చారు. పవన్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామ స్థాయి నుంచి నియోజక వర్గ స్థాయి వరకూ పార్టీ కార్యక్రమాల నిర్వహణ బాధ్యతలకు అయిదుగురు చొప్పున సభ్యులతో కమిటీలు ఏర్పాటు చేయాలి. ఆ సభ్యులు స్థానికంగా అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించాలి. ఇప్పటికే పైలెట్ ప్రాజెక్ట్ గా పిఠాపురంలో నియోజకవర్గ స్థాయిలో అయిదుగురు సభ్యులతో కమిటీ ఏర్పాటైంది.. ఆ కమిటీ పని తీరును మదింపు చేసి రాష్ట్రవ్యాప్తంగా గ్రామ, మండల, నియోజకవర్గ కమిటీలు రూపకల్పన చేయాలి. పార్టీ అంతర్గత వ్యవహారాలకు సంబంధించి నెలకొనే అంశాలను పరిష్కరించేందుకు ఉద్దేశించిన కాన్ ఫ్లిక్ట్ మేనేజ్మెంట్ విభాగాన్ని కేంద్ర కార్యాలయం నుంచే పర్యవేక్షించాలి. ఈ విభాగంలో 11 మంది వరకు సభ్యులను నియమించాలి. ఈ విభాగం ముందుకు వచ్చే అంశం ప్రాధాన్యం, తీవ్రతను బట్టి ముగ్గురు లేదా మొత్తం విభాగంలోని సభ్యులు చర్చించి పరిష్కరించాలని పార్టీ అధినేత పవన్ దిశానిర్దేశర చేశారు. ఇకపై ప్రతి కమిటీలో మహిళలకు స్థానం కల్పించాలని స్పష్టం చేశారు. అయిదుగురు సభ్యులు ఉండే కమిటీలో తప్పనిసరిగా ఒకరు, గరిష్టంగా ఇద్దరు వీర మహిళలు సభ్యులుగా ఉండాలి.. 11మంది సభ్యులు ఉండే కమిటీ ముగ్గురు వీర మహిళలకు స్థానం ఇస్తూ కమిటీలు ఉండాలని నిర్ణయించారు.

# త్వరలోనే మరో 40వేల ఉద్యోగాల భర్తీ

(మొదటి పేజీ తరువాయి)

హుస్నాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. రూ.262.68 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు.ఇచ్చిన హామీ మేరకు త్వరలో మరో 40వేల ఉద్యోగాల భర్తీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. శ్రీకాంతాచారి స్ఫూర్తితో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే 60వేల ఉద్యోగాలు ఇచ్చాం. ప్రజాపాలన రెండున్నరేళ్లు పూర్తయ్యేలోగా లక్ష ఉద్యోగాలు భర్తీ చేస్తాం అన్నారు. పనిచేసే వాడిని, మంచోడిని గ్రామ సర్పంచ్ గా ఎన్నుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. వీలైనంత వరకు సర్పంచ్ లను ఏకగ్రీవం చేసుకోవాలని సూచించారు. పొంకనాలు కొట్టే వాడిని సర్పంచ్ గా ఎన్నుకోవద్దని చెప్పారు. ఎడ్యుకేషన్,ఇరిగేషన్ పై మా ప్రభుత్వం దృష్టి పెట్టింది. నెహ్రూ స్ఫూర్తితోనే మేం ముందుకెళ్తున్నాం. లక్ష కోట్లు పెట్టి కాళేశ్వరం కడితే కూలేశ్వరం అయ్యింది. ఆనాడు ఎస్ఆర్ఎస్పీని నెహ్రూ కడితే ఇప్పటికీ చెక్కు చెదరలేదు. ఆనాడు కాంగ్రెస్ కట్టిన ప్రాజెక్టులే దేశానికి సేవలు అందిస్తున్నాయి. రూ.2 లక్షల రుణామాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం మాదే. వ్యవసాయం దండగ కాదు..పండగ చేసి నిరూపించాం. లక్షా4 వేల కోట్లు రైతుల కోసం మా ప్రభుత్వం ఖర్చు చేసింది. మహిళలకు ఫ్రీ బస్సులే కాదు..బస్సు ఓనర్లను చేశాం. సోలార్ పవర్ ప్లాంట్లను ఆడబిడ్డలకు అప్పగించాం. అడిగిన ప్రతీ పేద ఇంటికి రేషన్ కార్డు ఇచ్చాం. ఆనాడు దొడ్డు బియ్యం ఇస్తే పశువులకు దాణ పెట్టేవాళ్లు. మా ప్రభుత్వం వచ్చాక సన్నబియ్యం ఇస్తున్నాం. ప్రతీ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లునిర్మిస్తున్నాం. హుస్నాబాద్ లో దేవుళ్లేమైనా పాలించారా?. హుస్నాబాద్లో గౌరెల్లి రిజర్వాయర్ ఎందుకు పూర్తి కాలేదు. పదేండ్లు హుస్నాబాద్ నిర్లక్ష్యానికి గురైంది. గౌరెల్లి రిజర్వాయర్లు పూర్తి చేసే భాద్యత నాది. ఆనాడు సిద్ధిపేట,సిరిసిల్ల ,గజ్వేల్ నియోజకవర్గాలే అభివృద్ధి అయ్యాయి. ఐటీఐ కాలేజీలన్నింటిని ఏటీసీలుగా మార్చాం. ఏటీసీలో చేరే ప్రతి విద్యార్థికి నెలనెలా రూ.2వేలు ఇస్తున్నాం. అని రేవంత్ అన్నారు.సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ హుస్నాబాద్ నుంచే.. బహుజనులు దండు కట్టి ఉద్యమించారని వ్యాఖ్యానించారు. తెలంగాణ ఉద్యమం ఇక్కడి నుంచే ఉవ్వెత్తున ఎగసిపడిందని గుర్తుచేశారు. 2004లో కరీంనగర్ గడ్డ నుంచే తెలంగాణ ఇస్తానని ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీ మాట ఇచ్చి నిలబెట్టుకున్నారని చెప్పుకొచ్చారు. 2014లో స్వరాష్ట్ర ఆకాంక్షను సోనియాగాంధీ నెరవేర్చారని వ్యాఖ్యానించారు.గత పాలకుల మాదిరిగా హుస్నాబాద్‌ను నిర్లక్ష్యం చెయ్యం. త్వరలో గౌరెల్లి ప్రాజెక్టు పూర్తి చేస్తాం అని సీఎం ప్రకటించారు. సిద్ధిపేట జిల్లా హుస్నాబాద్ లో రూ. 262.78 కోట్లతో పలు అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. రూ. 44.12 కోట్లతో హుస్నాబాద్‌లో ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రూ. 45.15 కోట్లతో హుస్నాబాద్‌లో ం÷ుఅ ఏర్పాటుతో పాటు రూ. 20 కోట్లతో హుస్నాబాద్ మునిసిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. అలాగే, రూ. 8.60 కోట్లతో ఖిం యూనిట్ ఆఫీస్ కు శంకుస్థాపన చేశారు. ఇక, రూ. 86 కోట్లతో హుస్నాబాద్ అర్బన్-కొత్తపల్లి ప్యాకేజీ-1లో భాగంగా 4 లైన్ల రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేయగా.. రూ. 58.91 కోట్లతో హుస్నాబాద్- అక్కన్నపేట నాలుగు లైన్ల రహదారి నిర్మాణానికి సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు.రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, వివేక్ వెంకటస్వామి, శ్రీధర్‌బాబు తదితరులు సభలో పాల్గొన్నారు.

# భూదార్ కార్డులపై ప్రభుత్వం కీలక నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

ఓపెన్ చేశామన్నారు. భూభారతిలో చెప్పిన విధంగా భూధార్ కార్డులు సిద్ధంగా ఉన్నాయన్నారు. భూభారతి చట్టంతో రైతులందరికీ మేలు జరుగుతుందన్నారు. ధరణిని బీఆర్ఎస్ సర్కార్ విదేశీ సంస్థకు అప్పగించిందని చెప్పారు. కాంగ్రెస్ పవర్లోకి వచ్చాక భూ భారతిని కేంద్ర సంస్థకు అప్పగించామన్నారు. భయంకరమైన ధరణి వెబ్ సైట్ ను బంగాళాఖాతంలో పడేశామన్నారు. స్థానిక ఎన్నికల తర్వాత నక్షల్లేని గ్రామాల్లో సర్వేలు చేసి భూధార్ కార్డులిస్తామని తెలిపారు. ధరణి వెబ్ సైట్ తో బీఆర్ఎస్ రెవెన్యూ వ్యవస్థను కుప్పకూల్చిందన్నారు.ప్రజలు మెచ్చే భూ భారతి చట్టాన్నితమ ప్రభుత్వంలో తీసుకువచ్చామని పేర్కొన్నారు. పైలట్ ప్రాజెక్ట్ కింద నక్షలేని 5గ్రామాల్లో భూ సర్వే పూర్తి చేశామని వివరించారు. ఇవాళ(బుధవారం) తెలంగాణ సచివాలయంలో మీడియాతో మంత్రి పొంగులేటి మాట్లాడారు. 6వేల మంది వీఆర్ఏలను నియమించామని తెలిపారు. 490మంది సర్వేయర్లకు లైసెన్స్‌లు ఇచ్చామని చెప్పుకొచ్చారు. ఒక్కో రెవెన్యూ గ్రామానికి సర్వేయర్లను అలాట్ చేశామని తెలిపారు. రోవర్స్ కొనుగోలు చేసి సర్వేయర్లకు అప్పగిస్తున్నామని పేర్కొన్నారు. కేసీఆర్ హయాంలో రెవెన్యూ వ్యవస్థను పూర్తిగా కుప్ప కూల్చారని..తమ ప్రభుత్వం సరిచేస్తున్నామని వివరించారు. 59 సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులను అధునాతనంగా నిర్మిస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

# రాహుల్‌ను విమర్శించే స్థాయి కెటిఆర్‌కు లేదు

## మీడియా సమావేశంలో కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి



**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 03 :** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని విమర్శించే స్థాయి బిఆర్ఎస్ నేత కేటీఆర్‌కు లేదని సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి అన్నారు. బుధవారం గాంధీభవన్‌లో మీడియాతో ఆయన మాట్లాడారు. రాహుల్ గాంధీది త్యాగాల కుటుంబమన్నారు. తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ కుటుంబం రాజకీయం చేసిందని విమర్శించారు. రాహుల్ గాంధీని ప్రశ్నించే హక్కు కేటీఆర్‌కు లేదన్నారు. విలువలు లేని రాజకీయాలు మంచిది కాదు. కేటీఆర్‌కు నైతిక విలువలు ఉంటే రాహుల్ గాంధీ గురించి ఇంకోసారి మాట్లాడొద్దు. కాంగ్రెస్ జాతీయ పార్టీ.. భారత రాష్ట్ర సమితి ప్రాంతీయ పార్టీ. కేటీఆర్.. ఇక్కడ రాజకీయం చేయి.. సీఎం, పీసీసీ చీఫ్, మేమంతా సిద్ధం. రాహుల్ గాంధీని విమర్శిస్తే విడిచిపెట్టనని జగ్గారెడ్డి అన్నారు

# బెంగాల్‌లో సర్ సక్రమంగా సాగేలా చూడండి

(మొదటి పేజీ తరువాయి)

ఇదే సందేశం క్షేత్రస్థాయికి చేరేలా చూసుకోవాలని ఆదేశించారు. ఈ మేరకు ప్రధాని సన్నిహితవర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఇదిలాఉంటే.. ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆందోళన చేపడుతోన్న సంగతి తెలిసిందే. ఈసీ 'భాజపా కమిషన్'గా మారిందని, దిల్లీ నుంచి వచ్చిన సూచనల ప్రకారం నడుచుకుంటోందని ఆరోపణలు చేస్తున్నారు. ఎన్ని కేంద్ర సంస్థలను రాష్ట్రంలోకి తీసుకువచ్చినా.. ఎంత ఖర్చుపెట్టినా తనను రాజకీయపరంగా ఓడించలేరని గతంలో విరుచుకుపడ్డారు. అలాగే 2026లో జరిగే అసెంబ్లీ ఎన్నికలకు పూర్తిస్థాయిలో సంసిద్ధంగా ఉండాలని ఎంపీలకు మోదీ సూచించారు. అలాగే తృణమూల్ కాంగ్రెస్, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పేర్లను ప్రస్తావించకుండా.. విపక్షాల ట్రాప్‌లో చిక్కవద్దని బెంగాల్ భాజపా ఎంపీలకు హితబోధ చేశారు. అంతేగాకుండా ఆ రాష్ట్రంలో భాజపా ఎదిగిన తీరును ప్రస్తావించారు. 2011లో అసెంబ్లీలో ముగ్గురు ఎమ్మెల్యేలు మాత్రమే ఉన్నారని గుర్తుచేశారు. 2021లో ఆ సంఖ్య 65కు చేరింది. స్థానిక అంశాలపై ఫీడ్‌బ్యాక్ ఇవ్వాలని ఎంపీలతో పేర్కొన్నారు. కాగా.. కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహిస్తోన్న ఎస్ఐఆర్‌ను విపక్షాలు తొలి నుంచి వ్యతిరేకిస్తున్నాయి. ఈ నేపథ్యంలో మోదీ స్పందన వచ్చింది.

# ఛత్తీస్‌గడ్‌లో మరో ఎన్‌కౌంటర్

(మొదటి పేజీ తరువాయి)

నుండి మావోయిస్టుల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నామని అన్నారు. రాష్ట్రపోలీసుల్లోని రెండు విభాగాలైన డిస్ట్రిక్ట్ రిజర్వ్‌గార్డ్, స్పెషల్ టాస్క్ ఫోర్స్ మరియు సిఆర్‌పిఎఫ్ ఎలైట్ గ్రూప్ కోబ్రా (కమాండో బెటాలియన్ ఫర్ రిసోల్యూట్ యాక్షన్) ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నారని ఆ అధికారి తెలిపారు. ఎన్‌కౌంటర్‌తో ఈ ఏడాది ఇప్పటివరకు 268మంది మావోయిస్టులు మరణించారు.

# రియల్ వ్యాపారులకు అనుకూలంగా హిల్ట్ పాలసీ

(మొదటి పేజీ తరువాయి)

వారితో చర్చించి నిర్ణయాలు తీసుకోవాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం రైతులకు సహకారం అందించకుండా పారిశ్రామిక వేత్తలకు లబ్ది చేకూరుస్తోందని విమర్శించారు. పారిశ్రామికవేత్తలకు ఒక విధానం.. రైతులకు ఒక విధానమా? అని కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. పారిశ్రామిక వేత్తలకు లబ్ది చేకూర్చేలా అవినీతి జీవోను తెచ్చారన్నారు. హైదరాబాద్ పారిశ్రామిక ప్రాంతాల్లోని వేల ఎకరాల్లో కమర్షియల్ కాంప్లెక్స్‌లకు అనుమతిస్తే ట్రాఫిక్ పరిస్థితి ఏంటని నిలదీశారు.

# ఓయూలో విద్యార్థులకు పాడైన అన్నం

- విద్యార్థుల అందోళన కనువిప్పు కావాలి
- సిఎం రేవంత్‌పై హరీష్ రావు విమర్శలు

**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 03:** మింగ మెతుకు లేదు.. మీసాలకు సంపంగి నూనె అన్నట్లుగా రేవంత్ పాలన తీరు ఉందని సిద్దిపేట ఎమ్మెల్యే,బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. ఓయూ లా కాలేజీ మెస్‌లో పాడైపోయిన అన్నం పెడుతున్నారని విద్యార్థులు రోడ్డుపైకి వచ్చి ఆందోళన చేయడం కాంగ్రెస్ పాలనలో విద్యావ్యవస్థ దుస్థితికి అద్దం పడుతోందని అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీకి వేయి కోట్లు ఇస్తానని ప్రగల్భాలు పలికిన ముఖ్యమంత్రి గారు.. కనీసం విద్యార్థులకు ఒక పూట మంచి భోజనం పెట్టలేక పోవడం సిగ్గుచేటు అని హరీశ్‌రావు విమర్శించారు. ప్రభుత్వ బడుల్లో మధ్యాహ్న భోజనంలో గొడ్డుకారం, గురుకులాల్లో పురుగుల అన్నం, ఇప్పుడు యూనివర్సిటీల్లో పాడైపోయిన భోజనం.. ఇదేనా కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో సాధించిన ఘనత అని నిలదీశారు. అడుగడుగునా యూనివర్సిటీ పర్యవేక్షణలో ప్రభుత్వ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తున్నదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖ మంత్రిగా పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. రేవంత్ రెడ్డి గారూ.. మీ చేతగానితనంతో విద్యార్థుల భవిష్యత్తును, ఆరోగ్యాన్ని ఆగం చేయకండి అని హరీశ్‌రావు హితవుపలికారు. ఇప్పటికైనా ప్రగల్భాలు మాని.. విద్యార్థులకు కడుపునిండా మంచి భోజనం పెట్టండని సూచించారు.

# పవన్ వ్యాఖ్యలు తెలంగాణకు వ్యతిరేకం

(మొదటి పేజీ తరువాయి)

పవన్ కళ్యాణ్ తెలంగాణ నాయకుల దిష్టి కళ్లతో కోనసీమ పాడైందని అనడంపై కవిత తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలు ఏనాడూ దిష్టి పెట్టలేదు. కోనసీమ మాదిరిగా తెలంగాణ కావాలనుకున్నాం. తెలంగాణ బిడ్డల మనసు చాలా గొప్పది, మేము పెద్దగా ఆలోచిస్తాం అని ఆమె అన్నారు. తమ రాష్ట్రం ఏర్పడి 12 ఏళ్లు అవుతున్నా, ఎప్పుడు కూడా జై తెలంగాణ, జై ఆంధ్రా అనే తాము కోరుకున్నామని, తెలంగాణ ఎంత బాగుందో ఆంధ్రా కూడా అంతే బాగుండాలని ఆకాంక్షించామని ఆమె స్పష్టం చేశారు. ఆంధ్రకు ప్రత్యేక హోదా ఇవ్వాలని నేను పార్లమెంట్‌లో కూడా మాట్లాడాను. పక్కోడు బాగుంటే మా కళ్లు మండవు. పక్కోనిది గుంజుకోవాలనుకునే వాళ్లం కాదు. మేము బాగుండాలని కోరుకుంటాం కానీ, పక్కోడు చెడిపోవాలని అనుకోం. అలా అనుకొని ఉంటే తెలంగాణ ఉద్యమ స్వరూపం వేరేలా ఉండేది. మా బిడ్డలు ప్రాణాలు త్యాగం చేశారే తప్ప, ఒక్క పరాయి రాష్ట్రం వారి మీద కూడా చేయి ఎత్తలేదఅని కవిత వివరించారు. ఆనాడు సినిమా నటుడిగా మాట్లాడారు కానీ, ఇప్పుడు పవన్ కళ్యాణ్ ఏపీ డిప్యూటీ సీఎం అని, ఆయన మాటలు ఆంధ్రా ప్రజలకు ఆపాదిస్తారని కవిత హెచ్చరించారు. కనుక పవన్ కళ్యాణ్ జాగ్రత్తగా ఆలోచన చేసి మాట్లాడాలని ఆమె సూచించారు.

# మూగ బాలుడిపై కుక్కల దాడి

(మొదటి పేజీ తరువాయి)

గాయపడిన బాలుడికి మెరుగైన వైద్యం అందించాలని వారిని అదేశించారు. బాలుడు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అతడికి అవసరమైన తక్షణ సాయం అందించాలని సూచించారు. స్వయంగా బాలుడిని పరామర్శించటంతో పాటు, ఆ కుటుంబాన్ని కూడా కలిసి.. వారి బాగోగులు పరిశీలించి, ప్రభుత్వ పరంగా వారిని ఆదుకోవాలని కమిషనర్‌కు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గతంలో జరిగిన సంఘటనలు అనుభవాలను దృష్టిలో పెట్టుకొని. . తక్షణం వీధి కుక్కల దాడుల కట్టడికి చర్యలు చేపట్టాలని ఆయన అదేశించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఉన్నతాధికారులకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.హయత్‌నగర్ షిర్డీ నగర్‌లో బి తిరుపతి, చంద్రకళ దంపతులు నివసిస్తున్నారు. అపార్ట్‌మెంట్ వాచ్‌మెన్‌గా తిరపతి పని చేస్తున్నాడు. అతడి భార్య చంద్రకళ కూలీ పని చేస్తుంది. వీరికి ప్రేమ్‌చంద్ (8) కుమారుడు ఉన్నాడు. అతడికి మాటల రావు. మంగళవారం ఉదయం ప్రేమ్ చంద్.. తన ఇంటి సమీపంలోని కిరాణ దుకాణానికి వెళ్తున్నాడు. కుక్కల గుంపు అతడిపై మూకుమ్మడిగా దాడి చేశాయి. శీతాకాలం కావడంతో అతడు స్వెటర్ ధరించాడు. స్వెటర్‌ను నోటితో కరిచి అతడిని కొంత దూరం లాక్కెళ్లాయి. ప్రేమ్ చంద్ మూగవాడు కావడంతో కేకలు వేయలేక నిస్సహాయంగా ఉండిపోయాడు. స్థానికులు వెంటనే స్పందించి.. రాళ్లు విసిరి కుక్కలను తరిమికొట్టారు. ఈ ఘటనలో బాలుడు తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు వెంటనే స్పందించి.. 108 అంబులెన్స్‌కు కాల్ చేశారు. వాహనంలో అతడిని ఫీవర్ ఆసుపత్రికి తరలించారు. బాలుడికి మెరుగైన వైద్య చికిత్స కోసం నిలోఫర్ ఆసుపత్రికి తరలించారు. బాలుడి చెవకి వైద్యులు శస్త్రచికిత్స నిర్వహించారు. ప్రస్తుతం ఆ బాలుడిని ఐసీయూలో ఉంచి చికిత్స అందిస్తున్నట్లు అతడి తల్లిదండ్రులు వెల్లడించారు. ఈ సంఘటనపై పత్రికలో వార్త కథనాలు వెలువడడంతో సీఎం రేవంత్ రెడ్డి పైవిధంగా స్పందించారు.

# శబరిమలై వెళ్లే అయ్యప్ప స్వాములకు శుభవార్త చెప్పిన టిజీఎస్ ఆర్టీసీ

● ఈనెల 17న తొర్రూర్ డిపో నుండి శబరిమలకు ప్రత్యేక బస్సు: తొర్రూర్ డిపో మేనేజర్ వి.పద్మావతి





తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం)డిసెంబర్3: అయ్యప్ప మాలదారణ స్వీకరించిన స్వాములకు ఈనెల 17న తొర్రూరు నుండి శబరిమల కు వెళ్లేందుకు అయ్యప్ప స్వాముల సౌకర్యార్థం ప్రత్యేక బస్సు సౌకర్యం ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ వి. పద్మావతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందరరేగా బుధవారం వారు మాట్లాడుతూ ఈ నెల 17న తొర్రూర్ డిపో నుండి బస్సు బయలుదేరి పుణ్యక్షేత్రాలైన శ్రీశైలం మహానంది, అహోబిలం, పళని గురువాయార్, అయ్యప్ప సన్నిధానం, త్రివేంద్రం, రామేశ్వరం, మధురై, శ్రీరంగం, అరుణాచలం, శ్రీకాళహస్తి దేవాలయాలు దర్శించుకున్న పిదప తొర్రూరుకు చేరుకుంటుందని, ఈ యాత్ర ఏడు రోజులపాటు కొనసాగుతుందని బస్సు ప్రయాణ టూర్ షెడ్యూల్ ను తెలిపారు. ఇందుకు గాను బస్సు టికెట్ ఫెయిర్ ఒకరికి 8 వేల రూపాయలు నిర?యించామని, ఇప్పటికే కొన్ని సీట్లు భర్తీ కాగా బస్సులో ఇంకా 15 సీట్లు మాత్రమే ఖాళీగా ఉన్నాయని, శబరిమల యాత్ర చేయు అయ్యప్ప స్వాములు, సివిల్ స్వాములు కూడా అయ్యప్ప స్వామిని దర్శించు కునేందుకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఇందుకు గాను ఆసక్తి గల భక్తులు ఈ క్రింది సెల్ నెంబర్లను 7032182456, 9963 991518 సంప్రదించవచ్చునని డిపో మేనేజర్ వి పద్మావతి తెలిపారు.

# ఆశీర్వదించి గెలిపించండి అభివృద్ధి చేసి చూపిస్తా ..

**అందరి సహకారంతో గ్రామాభివృద్ధికి పాటుపడుత.**

**గ్రామాన్ని జిల్లాలో ఆదర్శంగా అభివృద్ధి చేస్తా..**

**మీ అందరి చల్లని దీవెనలే నాకు శ్రీరామరక్ష'**

**నీర్నెముల కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి కందిమల్ల గోపాల్ రెడ్డి**




తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 3:మండలంలోని నీర్నెముల గ్రామ సర్పంచ్ గా ప్రజలు ఆదరించి గెలిపిస్తే ఎల్లప్పుడు అండగా ఉండి సేవ చేస్తానని అన్నారు. ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన ఉందని ఒక్క అవకాశం ఇస్తే నీర్నెముల గ్రామ రూపురేఖలు మారుస్తానని నీర్నెముల గ్రామ సర్పంచ్ అభ్యర్థి కందిమల్ల గోపాల్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన నీర్నెముల గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను మీ ఇంటి పెద్ద కొడుకుగా వచ్చాను.. నన్ను ఆశీర్వదించి ఓటేయండి.. మీ అందరి చల్లని దీవెనలే నాకు శ్రీరామరక్ష' అన్నారు. సర్పంచ్ గా జనరల్ కావడంతో తాను పోటీలో ఉన్నానని గ్రామ ప్రజలు. పెద్దలు పెద్ద మనసుతో ఆలోచించి ఓటు వేసి గెలిపిస్తే 24 గంటలు గ్రామస్తులకు సేవ చేస్తానని హామీ ఇచ్చారు. గత పది సంవత్సరాల నుండి జర్నలిస్ట్ గా పనిచేస్తు ప్రజలకు ప్రభుత్వానికి వారథిగా పనిచేస్తు గ్రామంలో ఎన్నో సమస్యలు ఉన్నాయని వాటిని దశలవారీగా పూర్తి చేసి గ్రామాన్ని జిల్లాలోని ఆదర్శవంతంగా అభివృద్ధి చేయడానికి కంకనం కట్టుకున్నట్లు తెలిపారు. రాజకీయ పార్టీలకు అతీతంగా తాను పనిచేస్తానని పేర్కొన్నారు. ప్రజలు ఓటు వేసి గెలిపిస్తే వాటిని సత్వరమే పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికల అప్పుడు కొంతమంది రాజకీయ నాయకులు ఓట్ల కోసం వస్తుంటారని. అభ్యర్థి ఏ పార్టీ వాడో ప్రజలు తెలుసుకుని ఓటు వేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎలాంటి స్వార్థ ప్రయోజనాలు లేవని. ఈ విషయం గ్రామస్తుల అందరికీ తెలుసునని ప్రజల ఆశీర్వాదంతో తాను గెలిస్తే అన్ని వర్గాల ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి సేవ చేసే భాగ్యం కల్పించాలని ఆయన పేర్కొన్నారు.

# జనసంద్రమైన ఇంద్రపాలనగరం

**ఆశీర్వదించండి గ్రామాన్ని అభివృద్ధి చేస్తా సర్పంచ్ అభ్యర్థి గర్దాస్ విక్రమ్**



తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 3:రామన్నపేట మండలం ఇంద్రపాల నగరానికి చెందిన సర్పంచ్ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థి గర్దాసు విక్రమ్ పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ నన్ను ఒక్కసారి ఆశీర్వదించండి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా గ్రామంలో పారిశుధ్య సమస్య వీధిలైట్ల సమస్య లేకుంటే చేస్తానని వీధి వీధికి సిసి రోడ్లు నిర్మిస్తానని నిరుపేదలైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా చేస్తామని గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టం ఏర్పాటు చేస్తానని గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలను దత్తత తీసుకొని ప్రతి విద్యార్థికి నాణ్యమైన భోజనం అదే విధంగా ఉపాధ్యాయుల సహకారంతో ప్రతి విద్యార్థికి మంచి విద్యా అందిస్తాననిఒక్కసారి నన్ను ఆశీర్వదిస్తే గ్రామం యొక్క రూపురేఖలు మార్చి జిల్లాలోని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్ది కన్నతల్లి లాంటి గ్రామానికి ఎల్లవేళలా రుణపడి ఉంటానని తెలిపినారు



# ప్రజాపాలనకు పట్టం కట్టండి

**కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిని బరి మెజారిటీతో గెలిపించండి..**

**శాసనసభ్యులు వైద్యులు భూక్యా మురళి నాయక్**



తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో డిసెంబర్ 3: ప్రజాపాలనకు ప్రజలు పట్టం కట్టాలని శాసనసభ్యులు వైద్యులు భూక్యా మురళి నాయక్ కోరారు.మండలంలోని బిఎస్ లక్ష్మీపురం, బ్రాహ్మణపల్లి, కొమ్ము గూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థుల గెలుపు కోసం ప్రచారం లో భాగంగా శాసనసభ్యులు బ్రాహ్మణ పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో శాసనసభ్యులు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఇక్కడ ఉన్న భారాస నాయకులు ఇసుక మాఫియా ,అనేక రకమైన దందాలు , అమాయక గ్రామ ప్రజల నుండి పథకాల పేరిట డబ్బులు కూడా దోసుకున్నారు.కానీ మన ప్రజా ప్రభుత్వం వచ్చాక నేరుగా ప్రజల వద్దకే పాలన వచ్చింది రాష్ట్రంలో రేవంత్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి అనేక సంక్షేమ పథకాలను అందిస్తూ వాటితో పాటు పేదలకు కడుపునిండా తినడానికి సన్న బియ్యం పథకాన్ని తీసుకువచ్చి మన పేదల కడుపును నింపారు కావున గ్రామ ప్రజలకు వేసుకుంటున్న ప్రజలకు అందుబాటులో ఉండే మన కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను బరి మెజారిటీతో గెలిపించాలని వారితో మన గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా కృషి చేస్తానని గ్రామానికి కావాల్సిన నిధులు ఇస్తానని మన ప్రజా ప్రభుత్వానికి గ్రామ ప్రజలు పట్టం కట్టాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారి వెంట మహబూబాద్ మండల పార్టీ అధ్యక్షుడు మిట్టకండి రాంరెడ్డి, వివిధ గ్రామాలకు చెందినవ సర్పంచ్ అభ్యర్థులు,గ్రామ ముఖ్య నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు

# అరూర్ గ్రామానికి సేవ చేయడమే నా ఆశయం నన్ను ఆశీర్వదించండి

**- గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి సుక్క ముత్యాలు**



తొలి అక్షరం/వలిగొండ:యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అరూర్ గ్రామానికి చెందిన వ్యక్తి సుక్క ముత్యాలు ను కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా బలపరచడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అరూర్ గ్రామ ప్రజలకు,మా అక్కచెల్లెళ్లకుఅన్నదమ్ములకు,నేను అరూర్ గ్రామ సర్పంచిగా పోటీ చేస్తున్నాను,నాకు ఎలాంటి ఆశలు లేవు, గ్రామ అభివృద్దే నా ధ్యేయం,నేను సంపాదించుకోవడానికి రావడం లేదు నాకు ఎలాంటి కోరికలు లేవు గ్రామ ప్రజలకి సేవ చేయడమే నా కోరిక నా ఆశయం సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ తరఫున బరిలో దిగుతున్నాను.గత 5 సంవత్సరాలుగా ఉప సర్పంచ్ గా గ్రామ అభివృద్ధికై పాటుపడుతూ ఎన్నో సేవా కార్యక్రమాలు చేశాను.ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధికై కృషి చేస్తూ రాబోవు ఐదు సంవత్సరాలు మండలంలోనే అరూర్ గ్రామాన్ని అభివృద్ధిలో మొదటి స్థానంలో నిలబెట్టాలని కృత నిశ్చయంతో ఉన్నాను.కావున మీ అందరి సహాయ సహకారాలు,మీ ఆశీర్వాదాలు మాపై ఉంచి మమ్మల్ని గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఆశీర్వదించి,మీ అమూల్యమైన సపోర్టును నాకు అందిస్తారని ఆశిస్తున్నాను.మీ శ్రేయోభిలాషి సుక్క ముత్యాలు,గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో గ్రామ అభివృద్ధికై గ్రామంలో నెలకొన్న సమస్యలపై ఎంతగానో కృషి చేశాను.గ్రామ సర్పంచ్ గా అధికారంలో ఉంటే గ్రామాన్ని ఇంకెంత అభివృద్ధి పథంలో నడిపిస్తానో ఒక్కసారి ఆలోచించండి.కాంగ్రెస్ పార్టీ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా బరిలోదిగుతున్నాను, గ్రామ ప్రజలందరూ నాకు సపోర్టు చేసి అత్యధిక మెజార్టీతో గెలిపించగలరని కోరుచున్నాను.

# దివ్యాంగులు సమాజానికి స్ఫూర్తి ప్రదాతలు

● అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో



తొలి అక్షరం/మహబూబాబాద్, బ్యూరో డిసెంబర్ 03: దివ్యాంగులు సమాజానికి స్ఫూర్తి ప్రదాతలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అన్నారు.అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం జిల్లా కేంద్రం లోని గిరిజన భవన్ లో జిల్లా సంక్షేమ అధికారి సభిత అధ్యక్షతన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను నిర్వహించారు.ఈ



కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో మాట్లాడుతూ దివ్యా ంగుల హక్కులు, అవకాశాలు, సామాజిక బాధ్యతల పై ముఖ్య సందేశాన్ని అందించారు. దివ్యాంగుల జీవన విధానాన్ని మెరుగుపరిచే దిశగా మరిన్ని సంక్షేమ చర్యలను తీసుకెళ్లేందుకు అధికారి వర్గం కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. దివ్యాంగులు ఈ సమాజానికి స్ఫూర్తి ప్రదాతలని, ప్రపంచ వేదికపై మన దేశ కీర్తిని చాటిన ఘనత దివ్యాంగులది అన్నారు. వారితో ఆత్మీయంగా మెలగాల్సిన బాధ్యత సమాజంలో ప్రతీ ఒక్కరికీ ఉందని సూచించారు. తదనంతరం జిల్లాకేంద్రం లో నిర్వహించిన క్రీడా పోటీల్లో జిల్లాలోని పలు ప్రాంతాల నుండి విచ్చేసి పాల్గొని విజేతలుగా నిలిచిన దివ్యాంగ క్రీడాకారులకు బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో సిడిపివోలు, సూపర్వైజర్లు, దివ్యాంగుల అసోసియేషన్స్, సంఘాల నాయకులు, సభ్యులు, పెద్దఎత్తున దివ్యాంగులు, సిబ్బంది బి. రాజు, ఎం. హరీష్, బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఏపీఎం అవార్డు స్వీకరించిన ఆత్మకూరు (ఎం) మండల ఏపీఎం గోదాసు నర్సింహ్మ



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా :అంతర్జాతీయ వికాలంగుల దినోత్సవం సందర్భంగాకలెక్టరేట్ లో బుధవారం జరిగిన వేడుకల్లోయాదాద్రి భువనగిరి జిల్లా కలేక్టర్ హనుమంతు రావ్, జిల్లా డి ఆర్ డి వో టి.నాగిరెడ్డి చేతుల మీదుగా ఆత్మకూరు (ఎం) మండల సమాఖ్య ఏపీఎం గా పనిచేస్తున్న గోదాసు నర్సింహ్మ జిల్లా ఉత్తమ ఏపీఎం అవార్డును పొందడం జరిగింది.ఈ సందర్భంగా ఏపీఎం నర్సింహ్మ మాట్లాడుతూ జిల్లా స్థాయిలో అవార్డు అందుకోవడం సంతోషంగా ఉందని అవార్డుకు ఎంపిక చేసిన జిల్లా అధికారులకి సహకరించిన సిబ్బంది కి ధన్యవాదములు తెలియజేసారు.

# మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో వికలాంగుల దినోత్సవ వేడుకలు


**- ఎంఈఓ బుదారపు శ్రీనివాస్**




పెద్దవంగర డిసెంబర్ 3(తొలి అక్షరం): మండల కేంద్రంలో ప్రపంచ వికలాంగుల దినోత్సవ కార్యక్రమాలు మండల విద్యా వనరుల కేంద్రం విద్యాశాఖ అధికారి బుదారపు శ్రీనివాస్ ఎం ఈ ఓ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది వికలాంగులు అయిన పిల్లలకు ఆటలు పాటల పోటీలు నిర్వహించి ఉత్తీర్ణులైన వారికి తగిన బహుమతులు అందజేయడం జరిగింది అంతేకాకుండా వారి యొక్క ఆరోగ్య బాగోగుల కోసం ప్రత్యేక ఆసనాలు మానసిక ఒత్తిడి లేకుండా వారికి నైపుణ్యం కలిగించడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు ఈ కార్యక్రమంలో స్పెషల్ ఎడ్యుకేషనల్ టీచర్ అనూష. ఉపాధ్యాయులు సత్యనారాయణ రెడ్డి. భీమ. మధుసూదన్ రెడ్డి. చిరంజీవి. నిఖిల్. సిఆర్పిలు సంతోష్. నిరంజన్. రమాదేవి. విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# ఒకరు అధికారదాహంతో, మరొకరు అధికారమదంతో మాట్లాడుతున్నారు!!

● దువ్వ నవీన్, ఆప్ మునుగోడు నియోజకవర్గం ఇంచార్జి



తొలి అక్షరం/మిర్యాలగూడ/డిసెంబర్ 3: ప్రస్తుతం తెలంగాణలో అధికార పక్షం అధికారమదంతో మాట్లాడితే, ప్రతిపక్షం అధికారదాహంతో మాట్లాడుతుందని ఆప్ మునుగోడు నియోజకవర్గం ఇంచార్జి డాక్టర్ దువ్వ నవీన్ పత్రికా సమావేశంలో తెలియజేశారు.కాబట్టి ప్రజాస్వామ్యంలో ఓటు ఒక్కటే సామాజిక భాధ్యతను తెలియజేసే వజ్రాయుధం అని అయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అయన మాట్లాడుతూ ప్రజలందరూ రాజకీయ నాయకులు ఇచ్చే ఎలాంటి ప్రలోభాలకి గురి అయినా కానీ,చివరికి ఓటరు న్యాయం వైపు,అదేవిధంగా ధర్మం వైపు నిలబడాలని కోరారు.

## నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆఫీసర్‌గా డా చంద్రశేఖర్ ఎలిగేటి




నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆఫీసర్‌గా డాక్టర్ చంద్రశేఖర్ ఎలిగేటి ని అపాయింట్ చేస్తున్నట్లు సిబిఐ సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇంటలిజెన్స్ హెచ్ క్యూ టీం ఆఫ్ ఇండియా నేషనల్ చైర్మన్,డైరెక్టర్ మిస్టర్ సోహెల్ మీర్జా తెలియజేశారు డా. ఎలిగేటి చంద్రశేఖర్ గత 16 సంవత్సరాలుగా సార్క్ నేషన్స్ ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ లో సేవలు కొనసాగిస్తూ గత సంవత్సరం ఎన్ హెచ్ ఆర్ సి నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఎన్ సి టి న్యూ ఢిల్లీ నందు వైస్ చైర్మన్ వర్కింగ్ కమిటీ చైర్మన్ గా వ్యవహరిస్తున్నారని (పబ్లిక్ రైట్స్ అండ్ సెక్యూరిటీ వింగ్) తెలిపారు.అతను బాధ్యతాయుతంగా చేసిన సేవలకు గాను చంద్రశేఖర్ ను నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆఫీసర్ గా అపాయింట్ చేస్తున్నట్లు (సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇంటెలిజెన్స్) హెచ్ క్యూ టీం ఆఫ్ ఇండియా నేషనల్ చైర్మన్ డైరెక్టర్ సోహెల్ మీర్జా తెలిపి చంద్రశేఖర్కు శుభాకాంక్షలు తెలిపారు.

## వలిగొండ సర్పంచ్‌కి స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసిన వెంకట్ రమణ



**తొలి అక్షరం:వలిగొండ, డిసెంబర్, 03:** మండల కేంద్రానికి చెందిన విద్యావంతుడు మైసోల్ల వెంకట్ రమణ వలిగొండ గ్రామ సర్పంచ్ పదవికి స్వతంత్ర అభ్యర్థిగా మంగళవారం వలిగొండ క్లస్టర్ లోని రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను సమర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలు నన్ను ఆశీర్వదించి గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు అంతేకాకుండా తన వంతు గా గ్రామ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని గ్రామంలోని ఓటర్లు నాకు ఓటు వేసి గెలిపిస్తే నిస్వార్థంగా సేవ చేస్తానని ఈసందర్భంగా తెలిపారు.

## సజావుగా పంచాయతీ ఎన్నికలు

**షాద్ నగర్ ఏసిపి ఎస్ లక్ష్మీనారాయణ**

**నామినేషన్ల ఉపసంహరణ సందర్భంగా పలు గ్రామాల పర్యటన**



**తొలి అక్షరం/షాద్ నగర్,డిసెంబర్ 03:** రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా పంచాయతీ ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు గ్రామాల్లో పూర్తిస్థాయిలో భారీ బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు షాద్ నగర్ డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసిపి) ఎస్ లక్ష్మీనారాయణ స్పష్టం చేశారు. బుధవారం ఫరుక్ నగర్ మండలం భీమవరం క్లస్టర్ ను ఎసిపి సందర్శించారు. నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ గురించి ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ నిశాంత్ కుమార్ ను అడిగి తెలుసుకున్నారు. అయ్యవారిపల్లి సర్పంచ్ ఏకగ్రీవ విషయాన్ని అడిగి తెలుసుకోగా మిగతా వివరాలను కూడా వారి నుండి సేకరించారు. ఈ సందర్భంగా అక్కడ మీడియాతో మాట్లాడుతూ.. నామినేషన్ల ప్రక్రియ ముగిసింది కాబట్టి ఇక జరగబోయే ఎన్నికల సందర్భంగా ప్రచారం తదితర ఎన్నికల విషయంలో పోలీసులు పూర్తిస్థాయిలో బందోబస్తు ఏర్పాటు చేశారని గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటామని ఏసీపీ లక్ష్మీనారాయణ వెల్లడించారు. స్థానిక పోలీసులతో పాటు ప్రత్యేక పోలీసు బలగాలు కూడా మోహరించి ఉన్నాయని ఎన్నికలు సజావుగా జరిపేందుకు పూర్తి ప్రణాళిక చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. సున్నితమైన గ్రామాలపై పోలీస్ నజర్ ఉంటుందని తెలిపారు. ఎన్నికల్లో శాంతిభద్రతలకు వివాదం కల్పిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని లక్ష్మీనారాయణ హెచ్చరించారు.




## భవిత సెంటర్‌లో ఉచిత వైద్య శిబిరం

**ముఖ్య అతిథులుగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎస్.శిరీష**









**తొలి అక్షరం/రామన్నపేట డిసెంబర్ 3:** మండల కేంద్రంలో గల భవిత సాహితీ విద్య వనరుల కేంద్రం నందు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ అదేశాలనుసారం, మండల న్యాయ సేవా అధికార సంస్థ రామన్నపేట అధ్వర్యంలో మండల విద్యాధికారి గవ్వ జ్యోతి సమక్షంలో, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి రామన్నపేట డాక్టర్లు వరుణ్ రెడ్డి, ఉదయ్ లు కలిసి ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఉచిత వైద్య శిబిరం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎస్.శిరీష హాజరై మాట్లాడుతూ ఈ కేంద్రం నందు ఉన్న వారందరికీ ఇక్కడ అందించే సేవలు మరువలేనివి, మనం ఎంత చేసిన తక్కువనే అన్నారు. ఎంతో మందికి సేవా చేయాలనే నిండు మనస్సు తో ఎన్నో సేవలు చేస్తున్నారని కొనియాడారు. ఇక్కడ ఉండే దివ్యాంగ వికలాంగుల పట్ల అసభ్యకరంగా, చులకన భావంతో ఉండకూడదని, వారిలో ఎన్నో నైపుణ్యాలు దాగి ఉన్నాయని, వాటికి బయటికి తీయాలన్నారు. ఈ వైద్య శిబిరం నందు మొత్తం 20 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం వారికి పండ్లు, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో భవిత కేంద్రాల జిల్లా ఇన్చార్జి లింగా రెడ్డి, ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, లీగల్ సర్వీసెస్ టీమ్ సభ్యులు బత్తుల గణేష్, కానుగంటి శ్రీశైలం, రిసోర్స్ పర్సన్ జంగమ్మ, ఫిజియథెరపీస్ట్ శ్వేత, షఫీ, వైద్య సిబ్బంది సిస్టర్స్ బూపాల, సబిత, హనుమాన్ ప్రసాద్, విద్యార్థుల తల్లిదండ్రులు రేవతి, కవిత, బి.రేవతి, మమత, షమీమ్, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడలో ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం




**తొలి అక్షరం/ మిర్యాలగూడ/ డిసెంబర్ 3:** ప్రపంచ దివ్యాంగుల దినోత్సవంను పురస్కరించుకొని స్థానిక భవిత కేంద్రం మిర్యాలగూడ నందు ప్రపంచ వికలాంగుల దినోత్సవం కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంపీడీవో, ఎంఈఓ గారు పాల్గొన్నారు ఎంఈఓ, మాట్లాడుతూ భవితా కేంద్రంలో వివిధ రకాలైనటువంటి వైకల్యాలు కలిగిన ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు విద్యాబోధన మరియు ఫిజియోథెరపీ నిర్వహించబడుతున్నాయని అదేవిధంగా ప్రతిరోజు పాఠశాలకు హాజరయ్యే విద్యార్థులకు ట్రాన్స్పోర్ట్ ఎస్కార్ట్ అలవెన్సులు కూడా అందజేయడం జరుగుతుందని మైనర్ కరెక్టివ్ సర్జరీస్ అవసరమైనటువంటి విద్యార్థులకు ఉపకరణాలు అనగా చెవులు సరిగా వినిపించని వారికి వినికిడి యంత్రాలు వీల్ చైర్స్ ట్రై సైకిల్స్ చంక కర్రలు వంటి అందజేయడం జరుగుతుందని తెలియజేశారు ఎంపీడీవో గారు మాట్లాడుతూ భవిత కేంద్రం సేవలను వినియోగించుకోవాలని భవిత కేంద్రంలో అందిస్తున్నటువంటి సౌకర్యాలను గురించి వివరించారు మేనరికం వివాహాల వలన వైకల్యాలు కలిగే అవకాశం ఉందని వీలైనంతవరకు మేనరికం వివాహాలను నివారించడానికి అందరు కూడా ప్రయత్నించాలని వైకల్యం కలిగిన పిల్లల తల్లిదండ్రులు నిరుత్సాహం చెందవద్దని వారికి వారికి తగినటువంటి చేయూతను ఇచ్చినట్లయితే వారు కూడా సమాజంలో అందరితోపాటు జీవించగలరని వారికి ప్రభుత్వం కూడా అనేక రకాలైనటువంటి రాయితీలు ప్రోత్సాహకాలను కల్పిస్తుందని వాటిని వినియోగించుకోవాలని తెలియజేశారుప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా నిర్వహించినటువంటి ఆటలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో 25 మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఎంపీడీఓ ఎంఈఓ,స్పెషల్ బిఎడ్ కాలేజ్ ప్రిన్సిపల్ కోటయ్య స్పెషల్ ఎడ్యుకేటర్స్,ఐరప్ తదితరులు పాల్గొన్నారు

## మండల కేంద్రంలో బిజెపికి రాజీనామా బిఆర్ఎస్‌లో చేరిక

**- బిజెపి మాజీ మండల పార్టీ అధ్యక్షులు శ్రీరంగం శ్రీనివాస్.**



**తొలిఅక్షరం/నెక్కొండ డిసెంబర్ 3:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో బిజెపి సీనియర్ నాయకులు మాజీ అధ్యక్షులు శ్రీరంగం శ్రీనివాస్ ని, కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన. నర్సంపేట మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి . ఈ కార్యక్రమంలో నెక్కొండ పి ఎ సి ఎస్ చైర్మన్ మారం రాము, మరియు అడ్వకేట్ కొమ్ము రమేష్ యాదవ్, మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు కొనిజేటి బిక్షపతి, మండల ప్రధాన కార్యదర్శి తాటిపెల్లి శివకుమార్, మాజీ వార్డు మెంబర్ల ఫోరం రాష్ట్ర కార్యదర్శి తోట సాంబయ్య, సీనియర్ నాయకులు ఈదునూరి యాకయ్య, వరంగల్ జిల్లా గౌడ సంఘ అధ్యక్షులు కారింగుల సురేష్, మోడెం రాజు, ఈదునూరి వెంకన్న, పాల్గొన్నారు.

## వాట్సాప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్‌లో వివిధ గ్రూపులలో రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవు.. గ్రూప్ అడ్మిన్‌లు జర జాగ్రత్త

● **పూర్తి బాధ్యత గ్రూప్ అడ్మినే .. ఎస్సై కృష్ణయ్య**



**తొలి అక్షరం/మాడుగుల పల్లి/డిసెంబర్ 3:** ఎన్నికల సమయంలో మాడుగులపల్లి మండల గ్రామాల లో వాట్సాప్,ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ ,మొ్మదలైన సోషల్ మీడియా వేదికలో ఒక వర్గం మీద మరొక వర్గం రెచ్చగొట్టే ద్వేషపూరిత వర్గ వైషమ్యాలకు ప్రేరేపించేలా వ్యాఖ్యలు, పోస్టులు, వీడియోలు పెడితే పెట్టిన వారి పై చట్ట పరమైన చర్యలు తప్పవు. అదే విధంగా వాట్సాప్ గ్రూపులో రెచ్చగొట్టే విదంగా పోస్టులు పెడితే గ్రూప్ అడ్మిలపై కూడా చర్యలు తీసుకొనబడతాయి. ప్రజలందరూ ఎన్నికల నియమావళిని పాటిస్తూ ఎన్నికల సమయం లో శాంతి భద్రతలకు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు. పోలీస్ వారికి సహకరించాలని మాడుగులపల్లి ఎస్సై కృష్ణయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

## ప్రాడ్ కా ఫుల్ స్టాప్" కార్యక్రమం ద్వారా సైబర్ నేరాల పట్ల అవగాహన

**సైబర్ నేరాల నివారణపై పోలీస్ శాఖ కృషి: వేములపల్లి ఎస్సై డి వెంకటేశ్వర్లు**




**తొలి అక్షరం/మిర్యాలగూడ/ డిసెంబర్ 3:** వేములపల్లి మండల వ్యాప్తంగా ప్రజల్లో సైబర్ నేరాలపై అవగాహన పెంచేందుకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో, "ప్రాడ్ కా ఫుల్ స్టాప్" పేరుతో 42 రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించుచున్నట్లు వేములపల్లి ఎస్సై డి వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం వేములపల్లి మండల పరిధిలోని ఆమనగల్లు గ్రామంలో సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం డిసెంబర్ 2 నుండి జనవరి 12 వరకు ప్రతివారం ఒక్క ప్రత్యేక థీమ్‌తో అవగాహన కార్యక్రమాల రూపంలో చేపట్టబడుతుందని పేర్కొన్నారు."ప్రాడ్ కా ఫుల్ స్టాప్" పోస్టర్‌ను విడుదల చేశారు.దేశవ్యాప్తంగా ప్రతీ రోజూ సుమారు రూ.2 వేల కోట్లు సైబర్ మోసాల ద్వారా నష్టం జరుగుతోందని అన్నారు. దీనిని నివారించగల మార్గం ప్రజల్లో అవగాహన పెంపుదలేనని చెప్పారు. చదువుకున్న యువత సైబర్ నేరాలపై అవగాహన పెంచుకుంటే తమ కుటుంబ సభ్యులకు, పరిసరాల్లోని ప్రజలకు కూడా తెలియజేసే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. అలాగే సైబర్ నేరగాళ్లు లోన్ అప్స్, ఆన్లైన్ లింక్స్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్, ఫ్రాడ్ కాల్స్, ఓటీపీ స్కామ్స్, డిజిటల్ అరెస్ట్, వాట్సాప్/ట్విట్టర్ లింక్స్, ఆన్లైన్ స్క్రాచ్ కార్డ్స్ ఏపీకే ఫైల్స్ వంటి పద్ధతులతో మోసాలను చేస్తున్నారు కాబట్టి ఏ అనుమానాస్పద లింకులు, ఫైళ్ళు క్లిక్ చేయవద్దని సూచించారు.ఎవరైనా సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని, ఎన్ ఆర్ సి పి పోర్టల్ (www.cybercrime.gov.in)లో ఫిర్యాదు చేస్తే పోలీస్ స్టేషన్ తక్షణ చర్య తీసుకుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆమనగల్లు పంచాయతీ కార్యదర్శి జానీ, కానిస్టేబుల్ కిషన్,రామ నరసయ్య,తదితరులు పాల్గొన్నారు.

## మమ్మల్ని భారం అనుకోవద్దు.. భాగస్వాములుగా గౌరవించండి

**ఎన్పి ఆర్డి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆశన్న భుజంగ రెడ్డి**

**షాద్‌నగర్ ఎంపీడీవో కార్యాలయం ఎదుట అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు**




**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్ 03:** అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి ఆపేయ అనురాగాలతో వేడుకలను జరుపుకున్నారు. జిల్లా అధ్యక్షులు ఆశన్నగారి భుజంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి జేర్కొని రాజు నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో దివ్యాంగ సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆశన్నగారి భుజంగారెడ్డి మాట్లాడుతూ...దివ్యాంగులను సమాజం బాధితులుగా కాకుండా సమాన భాగస్వాములుగా గుర్తించాలి. వారికి ఇతరులతో సమాన హక్కులు, అవకాశాలు, గౌరవం లభించాలి. కానీ ప్రస్తుత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దివ్యాంగుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరిస్తున్నాయి.దివ్యాంగుల కోసం ప్రవేశపెట్టిన పథకాలను రద్దు చేస్తూ, సమాన అవకాశాలు కల్పించడంలో ఘోరంగా విఫలమవుతున్నాయని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ చరిత్రను గుర్తుచేస్తూ ఆయన మాట్లాడుతూ...1976లో ఐక్యరాజ్యసమితి 1981ని అంతర్జాతీయ దివ్యాంగుల సంవత్సరంగా, 1983-92 మధ్య కాలాన్ని దివ్యాంగుల దశాబ్దంగా ప్రకటించింది. 1992 నుంచి ప్రతి డిసెంబరు 3న ఈ దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా జరుపుతున్నారు.దివ్యాంగుల గౌరవం, హక్కులు, శ్రేయస్సు కోసం అవగాహన పెంచడం, వారిని రాజకీయ, సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక జీవనంలో భాగస్వాములను చేయడమే ఈ దినోత్సవ లక్ష్యమని వివరించారు.కళలు, విజ్ఞానం, క్రీడలు, ఆవిష్కరణలు , ఏ రంగంలోనైనా దివ్యాంగులు అద్భుతాలు సాధిస్తున్నారు.వారి సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పడమే ఈ వేడుకల ఉద్దేశ్యం.కానీ ప్రభుత్వాలు ఈ సామర్థ్యాన్ని గుర్తించకుండా, వివక్షతతో వ్యవహరిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దివ్యాంగుల కోసం ప్రకటించిన పథకాలను సంపూర్ణంగా అమలు చేయాలని, వివక్ష లేని సమాజ నిర్మాణం కోసం అందరూ కృషి చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా నాయకులు మొగదాటి ప్రమోద్, దర్శిణం శంకర్, మూర్తి, సీమ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నకొర్పోల్‌లో కాంగ్రెస్ పార్టీకే పట్టం









## •సర్పంచ్ అభ్యర్థి బానోతు అనిత -బద్రు నాయక్ ఏకగ్రీవం

**తొలిఅక్షరం/నెక్కొండ డిసెంబర్ 3:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలో 39 గ్రామపంచాయతీ లలో చిన్న కొర్పోల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ, టిఆర్ఎస్ పార్టీ, బిజెపి, సిపిఎం నాయకులు కార్యకర్తలు యూత్ సంఘాలు, మహిళా సంఘాలు ,అందరూ కలిసి ఎస్టి మహిళ సర్పంచ్ రిజర్వేషన్ కావడంతో అందరూ కలిసి సమావేశం ఏర్పాటు చేసి అందరి అభిప్రాయం మేరకు గ్రామ అభివృద్ధిలో భాగంగా అన్ని రకాలుగా గ్రామం వెనకబడి ఉన్నందున గ్రామంలో రోడ్డు సౌకర్యాల విషయంలో గాని, వట్టే వాగు బ్రిడ్జి విషయంలో కానీ చిన్న కోర్పోల్ గ్రామాన్ని అభివృద్ధి పతంలో ముందుకు తీసుకునేళ్ళదామ్మనే ఆలోచనతో అందరి అభిప్రాయం మేరకు భానోత్ అనిత– బద్రు నాయక్ ను సర్పంచ్ గా ఏకగ్రీవ తీర్మానం చేశారు,గ్రామంలో మహిళలు యువకులు, ప్రజలు ఏకగ్రీవం చేసినందుకు సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఏకగ్రీవం విషయంలో నర్సంపేట శాసనసభ సభ్యులు దొంతి మాధవరెడ్డి సహకారంతో టిపిసిసి మెంబర్ సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో ఏకగ్రీవం సర్పంచ్ భానోత్ అనిత – బద్రు నాయక్ ను కాంగ్రెస్ పార్టీలో టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలో ఆహ్వానించారు . సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో పబ్బతి సుధాకర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాధనంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్ , వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి , డిసిసి ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్, రావుల మహిపాల్ రెడ్డి , చిన్న కొర్పోల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆత్మకూరు శ్రీనివాస్ ఎల్ ఐ సి, చింతల వేణుగోపాల్, గంగాపురి చంద్రమౌళి, పులి రాజు, బత్తిని ఎల్లయ్య, ఆత్మకూరి శ్రీనివాస్ మాజీ ఉప సర్పంచ్ , పడాల రాజు సన్నాఫ్ వెంకటయ్య , కొయ్యడ సాంబయ్య , కొయ్యడ ఐలయ్య , కొయ్యడ రాజు, తోగరు ఆగమల్లు, బొల్లం యాకయ్య, కాసాని అశోకు, కాసాని వీరస్వామి, పులి రంజిత్, ఆత్మకూరి సతీష్ , బొడ్డుపల్లి యాకయ్య, లింగాల వెంకన్న , మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఇతర మహిళా సంఘ నాయకులు యూత్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# గ్రామ ప్రజల ఆదరణే నా బలం

**ఉప్పరిగడ్డ సర్పంచి అభ్యర్థి చందు నాయక్**

**“కత్తెర” గుర్తుతో మరోసారి బరిలోకి**

**ఈసారి అధిక నిధులతో మరింత గ్రామాభివృద్ధి చేస్తా**





**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్ 03:** ఉప్పరిగడ్డ గ్రామ సర్పంచి ఎన్నికల బరిలో మరోసారి నిలిచిన చందు నాయక్, గ్రామ ప్రజలు తనపై చూపిస్తున్న ఆదరణ, విశ్వాసం మరువలేనివని ఉద్ఘాటించారు. మరోసారి సర్పంచి పదవికి పోటీ చేస్తున్న ఆయన, ఈ ఎన్నికల్లో విజయం సాధించి, గ్రామాన్ని అభివృద్ధి చేయడమే తన ఏకైక లక్ష్యమని స్పష్టం చేశారు.?గుర్తుల కేటాయింపు సందర్భంగా ఎన్నికల అధికారుల నుంచి ఆయన ‘కత్తెర’ గుర్తును అందుకున్నారు. ఈ సందర్భంగానే ఆయన మీడియాతో ప్రత్యేకంగా మాట్లాడారు. **మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ సహకారంతో అభివృద్ధి...** గతంలో తాను సర్పంచ్‌గా పనిచేసిన అనుభవాన్ని గుర్తు చేసుకుంటూ, గతంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ సహకారంతో గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని, ఆయన అండదండలు ఎల్లప్పుడూ మా గ్రామానికి ఉన్నాయని చందు నాయక్ తెలిపారు. **అధిక నిధులు తెచ్చి గ్రామాన్ని అభివృద్ధి చేస్తాం...** ఈసారి ఎన్నికల్లో గెలిస్తే, గ్రామాన్ని మరింత ముందుకు తీసుకువెళ్తానని ఆయన హామీ ఇచ్చారు. నామినేషన్ వేసినప్పటి నుంచి గ్రామ ప్రజల నుంచి వస్తున్న అపూర్వమైన ఆదరణ చూస్తుంటే, వారి దీవెనలు నాకు ఉన్నాయని అర్థమవుతోందన్నారు. ఈ ఎన్నికల్లో నేను గెలిస్తే, ఏకంగా ఎమ్మెల్యే శంకర్ తో కోట్లడైనా నా వార్డు సభ్యులతో కలిసి, ఉప్పరిగడ్డ గ్రామాభివృద్ధి కోసం అధిక రూపాయల నిధులనైనా సరే తీసుకువచ్చేందుకు కృషి చేస్తానన్నారు. మెరుగైన మౌలిక వసతులు, తాగునీటి సౌకర్యం, పారిశుద్ధ్యం విషయంలో రాజీ పడకుండా కృషి చేస్తాను అన్నారు. రాబోయే ఐదేళ్లలో ఉప్పరిగడ్డ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే నా అజెండా అని చందు నాయక్ ప్రకటించారు. ?తనకు కేటాయించిన ‘కత్తెర’ గుర్తును ఓటర్లు గుర్తించుకుని, భారీ మెజారిటీతో తనను గెలిపించాలని ఆయన గ్రామస్తులను అభ్యర్థించారు. గ్రామస్తుల నమ్మకాన్ని, అభిమానాన్ని నిలబెట్టుకుంటానని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

# ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలి: ఎస్పీ డా శబరీష్..







**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో డిసెంబర్ 3:** స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని జిల్లా పోలీస్ అధికారి వైద్యులు శబరిష్ కోరారు.గ్రామపంచాయతీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో బుధవారం మండలంలోని కంబాలపల్లి గ్రామాన్ని జిల్లా ఎస్పీ డా. శబరీష్ సందర్శించారు. అనంతరం కురవి లో ఏర్పాటు చేసిన గ్రామ సభాలో పాల్గొన్నారు.గ్రామాలను సందర్శించి భద్రతా చర్యలను పరిశీలించారు. జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులు, ఆయా గ్రామాలకు సంబంధిత వి పి ఓ (విలేజ్ పోలీస్ అధికారి )లతో కలిసి గ్రామ వీధుల్లో తిరిగి అక్కడి పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించారు. **సీసీ కెమెరాలు, భద్రతా చర్యల పరిశీలన** జిల్లా ఎస్పీ ముందుగా గ్రామంలోని కీలకచోట్ల ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల స్థితి, కవరేజ్ ఏరియా తదితర విషయాలను వివరంగా పరిశీలించారు. సీసీ కెమెరాలు ఎన్నికల సమయంలో గ్రామంలో జరిగే ప్రతి కదలికపై నిఘా పెట్టడానికి ఎంతో ఉపయోగకరమని, పనిలో లేని లేదా డ్యామేజ్ అయిన కెమెరాలను వెంటనే మార్చాలని అధికారులు బాధ్యతగా తీసుకోవాలని ఆదేశించారు.అలాగే గ్రామంలో సెన్సిటివ్, హై సెన్సిటివ్ ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక పోలీస్ పికెట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. **రోడీలు - అనుమానితులపై ప్రత్యేక నిఘా** గ్రామాల్లో సమస్యలు సృష్టించే వారు రౌడీ షీట్స్ ఉన్న వ్యక్తులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు.ఎన్నికల సందర్భంలో శాంతిభద్రతలకు భంగం కలిగించే స్థానిక రోడీలు, చరిత్రగల వ్యక్తులు, మద్యం మరియు డబ్బు పంపిణీ చేసే అనుమానితులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు.వారిని నిరంతరం కౌన్సెలింగ్ చేయించి పర్యవేక్షించాలని జిల్లా ఎస్పీ అధికారులను ఆదేశించారు. “ఎన్నికలకు ఆటంకం కల్పించే ఎలాంటి ప్రయత్నాలనూ పోలీసు శాఖ సహించదు” అని ఆయన స్పష్టం చేశారు.గ్రామస్తులతో ప్రత్యక్షంగా మాట్లాడిన ఎస్పీ మాట్లాడుతూ సమావేశమై, స్వేచ్ఛా, నిష్పాక్షిక ఎన్నికల ప్రాధాన్యత గురించి జాగృతి కల్పించారు.వారితో మమేకమై ప్రతి ఓటరు ధైర్యంగా, ఎవరి ప్రభావం లేకుండా తన అభిమతానికి అనుగుణంగా ఓటు వేయాలని ప్రోత్సహించారు.ఎన్నికల సమయంలో డబ్బు, మద్యం, కిరాణా, బహుమతుల రూపంలో ప్రలోభాలు తీసుకోవడం కూడా చట్టపరంగా నేరమని వివరించారు.గ్రామంలో శాంతిని భంగం చేసే ఏవైనా పరిస్థితులు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని గ్రామస్తులను కోరారు.యువత సమాజంలో మార్పుకు దారి చూపే శక్తిగా పేర్కొంటూ, వారు అక్రమ పద్ధతులకు దూరంగా ఉండి స్వచ్ఛమైన ఎన్నికల ప్రక్రియకు సహకరించాలని సూచించారు. ఎన్నికల రోజున గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండాప్రత్యేక మొబైల్ పట్రోలింగ్,సీసీ కెమెరాల పర్యవేక్షణ, అదనపు సిబ్బంది నియామకం,24/7 కంట్రోల్ రూమ్ మానిటరింగ్ వంటి అన్ని ఏర్పాట్లు పూర్తిగా సిద్ధంగా ఉన్నాయని తెలిపారు.జిల్లాలో జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికలు శాంతి యుతంగా, పారదర్శకంగా, న్యాయంగా జరిగేలా పోలీసుశాఖ అంకితభావంతో పనిచేస్తుందని ఎస్పీ ప్రజలకు హామీ ఇచ్చారు.

# సైబర్ అవేర్‌నెస్ కార్యక్రమం



**తొలి అక్షరం/హన్మకొండ,డిసెంబర్ 3 :**టిజిసియస్బి, వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో డిజిపి శికా గోయల్ ఐపియస్ ఆదేశాల మేరకు, వరంగల్ పోలీస్ కమిషనర్ సున్‌ప్రీత్ సింగ్ ఐ పి యస్ మార్గ దర్శకత్వంలో, ఏసిపి, సిసిపిఎస్ వరంగల్ గిరి కుమార్ కల్కోట పర్యవేక్షణలో, ఇన్‌చార్జ్ నోడల్ ఏ సి పి, సి సి ఎస్ పి. సదయ్య, హన్మకొండ ఏ సి పి నర్సింహా రావు సమన్వయంతో పింగిలి గవర్నమెంట్ మహిళల డిగ్రీ కళాశాలలో సైబర్ అవేర్‌నెస్ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు క్రింది ముఖ్య అంశాలపై అవగాహన కల్పించారు.1930 హెల్ప్‌లైన్ మోసపోయిన సందర్భాల్లో తక్షణ కాల్ చేయాల్సిన అత్యవసర సాయంకేంద్రంగోల్డెన్ అవర్ రిపోర్టింగ్ ఫ్రాడ్ జరిగిన వెంటనే ఫిర్యాదు చేయడం ఎంత కీలకమో వివరించడం ప్రూఫ్ ఆఫ్ హెల్డ్ వెంటనే రిపోర్ట్ చేస్తే లభించే ప్రయోజనాలు రోజువారీగా అందుతున్న సైబర్ మోసపు కాల్స్ సంఖ్య గురించి అవగాహనరోజువారీ ఆర్థిక నష్టం వివరాలు ప్రజలు ఎంతగా మోసపోతున్నారో వివరించడంపిల్లల మానసిక ప్రశాంతత, శారీరక దృఢత్వం ు సైబర్ ఒత్తిడులను ఎదుర్కొనే సూచనలుఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో సైబర్ మోసాలపై జాగ్రత్తలు, స్వీయ రక్షణ పద్ధతులు మరియు బాధితులుగా మారినప్పుడు చేపట్టాల్సిన చర్యలపై పూర్తి అవగాహన కల్పించారు.

# సమస్యలు తక్షణమే పరిష్కరించాలి



## అలసత్వముగా వ్యవహరిస్తున్న అధికారులు

**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో డిసెంబర్ 3:** సమస్యలు పరిష్కరించడంలో అధికారులు అలసత్వముగా వ్యవహరిస్తున్నారని భారత కమ్యూనిస్టు మార్క్స్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గొల్లపల్లి నాగయ్య విమర్శించారు. జిల్లా కేంద్రంలోని పురపాలక సంఘ పరిధిలో సమస్యలు తీర్చాలని తమ పార్టీ ఆధ్వర్యంలో అనేక పర్యాయాలు వినతి పత్రాలు సమర్పించినప్పటికీ పురపాలక సంఘ అధికారులు పట్టించుకునే స్థితిలో లేరని ఆయన అన్నారు. భారత కమ్యూనిస్టు మార్క్సిస్టు పార్టీ పట్టణ కమిటీ సమావేశం సమ్మెట రాజమౌళి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ పురపాలక సంఘ పరిధిలో మొత్తం 36వార్డుల్లో ఉన్న అటువంటి స్థానిక సమస్యల వలయంలో కాలనీలు ఉన్నాయని అన్నారు.జిల్లా కేంద్రం అయిన మనుకోటలో అధికార ప్రజాప్రతినిధులు. అధికారులు అందురు ఇక్కడే ఉన్న సమస్యలు కనపడకపోవడం విడ్డూరమన్నారు. పురపాలక సంఘం విస్తీర్ణంలో భాగంగా విలీనం గ్రామాలు పేరుకే పురపాలక సంఘ పరిధిలో ఉన్నాయని సమస్యలు అంత కొంత మరింత పెరిగాయని అన్నారు. విలీన గ్రామాలలో ఉపాధి హామీ పథకం లేకపోవడం వల్ల ఉపాధికి ఇబ్బంది పడుతున్నారని వెంటనే విలీన గ్రామాలలో యధాతథంగా ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని అన్నారు. పురపాలక సంఘ పరిధిలోని శివారు కాలనీలలో ప్రజా సమస్యలు మరి అందలా అని చెక్కయని కనీస అవసరాలు అయినా రోడ్డు నీళ్లు కరెంటు ఇంటి నెంబర్లు పారిశుధ్యం వంటి అవసరాలు కూడా ఆమడ దూరంలో ఉన్నాయని అన్నారు అలాగే శివారులలో పేద ప్రజలు గుడిసెలు వేసుకొని నివసిస్తున్నారని వారికి హక్కు పత్రాలు ఇచ్చి పక్కా ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.అలాగే పురపాలక సంఘ పరిధిలోని సమస్యలు తగినంత త్వరగా పరిష్కరించకపోతే ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సూర్నపు సోమయ్య, పట్టణ కార్యదర్శి బానోత్ సీతారాం నాయక్,రావుల రాజు, కుమ్మరి కుంట్ల నాగన్న, హేమ నాయక్, చీపిరి యాకన్న, బానోత్ వెంకన్న, భాగ్యమ్మ, యమగాని వెంకన్న, ఎండి రజాక్, మహేందర్, గౌని వెంకన్న, శ్రీను, లలయ్య, ఎస్.కె తాజ్, ఉపేంద్ర పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థులను శాలువాతో సత్కరించిన భువనగిరి ఎమ్మెల్యే.



**తొలి అక్షరం/వలిగొండ, డిసెంబర్, 03:** వలిగొండ మండలం అరూరు గ్రామపంచాయతీ సర్పంచి వార్డు మెంబర్లు కు కాంగ్రెస్ కండువతో సన్మానించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు, ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చిట్టె డి జనార్దన్ రెడ్డి గారు,, సింగిల్ విండో చైర్మన్ వెంకట్ రామ్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు తుమ్మల శ్రీనివాస్, బండారు నరసింహారెడ్డి, సర్పంచ్ అభ్యర్థులు , పోలేపాక చంద్రయ్య, పోలేపాక చెమ్మయ్య, పోలేపాక సురేందర్, సుక్క రామచంద్రం, వలిగొండ ఓబీసీ సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి, మాజీ సర్పంచులు జినుకల దానయ్య, తుమ్మల నరసింహారెడ్డి, చిట్టె డి రామచంద్రారెడ్డి మాజీ ఎంపీటీసీ బైకాని ముత్యాలు, సింగిల్ విండో డైరెక్టర్ ఆవుల స్వామి, ఆవుల సత్యనారాయణ పెద్దిటి రంగారెడ్డి,, కళ్లెం బాల శంకర్, వెలిమినేటి సంతోష్ కుమార్, కొయ్యగూర మధు, మీసాల మత్స్యగిరి జినుకల అశోక్, సుంకి ఆనంద్, ఓరుగంటి సాయినాథ్, తుమ్మల వేణు, కాంగ్రెస్ ముఖ్య నాయకులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు,

# స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోండి

**- మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా.శబరీష్**

**- గ్రామ పంచాయతీ ఎన్నికల భద్రత ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ**



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు),డిసెంబర్3:** సమీపిస్తున్న గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ జిల్లా పరిధిలోని కంబాలపల్లి గ్రామాన్ని సందర్శించి, అనంతరం కురవిలో ఏర్పాటు చేసిన గ్రామసభలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ప్రజలు ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. **భద్రతా చర్యల పరిశీలన:** జిల్లా ఎస్పీ పోలీసు అధికారులతో కలిసి కంబాలపల్లి గ్రామ వీధుల్లో పర్యటించి, భద్రతా చర్యలను, అక్కడి పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఆయా గ్రామాలకు సంబంధించిన విలేజ్ పోలీస్ ఆఫీసర్ లతో ఆయన సమీక్ష నిర్వహించారు. **సీసీ కెమెరాలపై ప్రత్యేక నిఘా:** ఎస్పీ గ్రామంలోని కీలక ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల స్థితి, కవరేజ్ ఏరియాను పరిశీలించారు. ఎన్నికల సమయంలో ప్రతి కదలికపై నిఘా ఉంచడానికి సీసీ కెమెరాలు అత్యంత ఉపయోగకరమని పేర్కొంటూ, పనిచేయని లేదా డ్యామేజ్ అయిన కెమెరాలను వెంటనే మార్చాలని అధికారులను ఆదేశించారు. **పికెట్ల ఏర్పాటు:** గ్రామంలోని సెన్సిటివ్, హై సెన్సిటివ్ ప్రాంతాలను గుర్తించి, అక్కడ ప్రత్యేక పోలీసు పికెట్లను ఏర్పాటు చేయాలని సూచించారు. **రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్, హెచ్చరిక** గ్రామాల్లో సమస్యలు సృష్టించే రౌడీ షీట్స్ ఉన్న వ్యక్తులను పిలిపించి ఎస్పీ కౌన్సిలింగ్ నిర్వహించారు. ఎన్నికల సందర్భంగా శాంతిభద్రతలకు భంగం కలిగించే స్థానిక రౌడీలు, చరిత్రగల వ్యక్తులు, అలాగే మద్యం, డబ్బు పంపిణీ చేసే అనుమానితులపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ అనుమానితులను నిరంతరం కౌన్సెలింగ్ చేయించి పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. “ఎన్నికలకు ఆటంకం కలిగించే ఎలాంటి ప్రయత్నాలనూ పోలీసు శాఖ సహించదు” అని ఎస్పీ స్పష్టం చేశారు. **గ్రామస్తులతో ఎస్పీ సంభాషణ:** కురవిలో ఏర్పాటు చేసిన గ్రామసభలో ఎస్పీ డాక్టర్ శబరీష్ గ్రామస్తులతో నేరుగా సమావేశమై, స్వేచ్ఛాయుత, నిష్పాక్షిక ఎన్నికల ప్రాధాన్యత గురించి వివరించి అవగాహన కల్పించారు. **నిర్భయంగా ఓటు వేయాలి:** ప్రతి ఓటరు ఎవరి ప్రభావానికి లోనుకాకుండా, ధైర్యంగా తమ అభిమతానికి అనుగుణంగా ఓటు వేయాలని ప్రోత్సహించారు. **ప్రలోభాలు నేరం:** ఎన్నికల సమయంలో డబ్బు, మద్యం, కిరాణా, బహుమతుల రూపంలో ప్రలోభాలు తీసుకోవడం కూడా చట్టపరంగా నేరమని ఆయన వివరించారు. **యువత సహకారం:** యువత సమాజంలో మార్పుకు దారి చూపే శక్తిగా పేర్కొంటూ, వారు అక్రమ పద్ధతులకు దూరంగా ఉండి, స్వచ్ఛమైన ఎన్నికల ప్రక్రియకు సహకరించాలని సూచించారు. **వెంటనే సమాచారం ఇవ్వండి:** గ్రామంలో శాంతికి భంగం కలిగించే ఏవైనా పరిస్థితులు గమనించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని గ్రామస్తులను కోరారు. **సిద్ధంగా ఉన్న భద్రతా ఏర్పాట్లు:** ఎన్నికల రోజున గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నివారించడానికి అన్ని ఏర్పాట్లు సిద్ధంగా ఉన్నాయని ఎస్పీ తెలిపారు. వీటిలో ప్రత్యేక మొబైల్ పట్రోలింగ్, సీసీ కెమెరాల పర్యవేక్షణ, అదనపు సిబ్బంది నియామకం, 24/7 కంట్రోల్ రూమ్ మానిటరింగ్ వంటివి ఉన్నాయని పేర్కొన్నారు. జిల్లాలో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికలు శాంతియుతంగా, పారదర్శకంగా, న్యాయంగా జరిగేలా పోలీసుశాఖ అంకితభావంతో పనిచేస్తుందని ఎస్పీ డాక్టర్ శబరీష్ ప్రజలకు హామీ ఇచ్చారు.

# అడ్డూ అదుపులేని వెండి ధరలు




**వేలల్లో పెరుగుతూ బంగారానికి సవాల్**

**రూ.1,84,727 వద్ద ఆల్‌టైమ్ గరిష్ఠానికి చేరిక**

**న్యూఢిల్లీ,డిసెంబర్3:** వెండిధరలు అదరగొడుతున్నాయి. బంగారంతో నాకేంటి పోటీ అన్నట్లుగా అమాంతంగా పెరుగుతున్నాయి. పెరగడమే తప్ప తగ్గడం లేదు. సరిగ్గా ఏడాది క్రితం వెండి ధర కిలో తొలిసారి లక్ష రూపాయలు దాటితే అంతా అబ్బో అనుకున్నారు. కానీ, ఇప్పుడు అదే వెండి పసిడికి ఏమాత్రం తక్కువ కానంటోంది. పట్టపగ్గాల్లేకుండా దూసుకెళుతోంది. దేశీయంగా కిలో వెండి రూ.1.84 లక్షల వద్ద సరికొత్త రికార్డు గరిష్ఠాలను నమోదు చేసింది. అటు పసిడి సైతం రూ.1.30 లక్షల పైనే పలుకుతోంది. అంతర్జాతీయ మార్కెట్‌లో ధర పెరగడానికి తోడు, రూపాయి విలువ పతనం కావడమూ ఈ లోహాల ధరల పెరుగుదలకు కారణమని అనలిస్టులు విశ్లేషిస్తున్నారు. వెండి అత్యధికంగా రూ.3,126 పెరిగి రూ.1,84,727 వద్ద ఆల్‌టైమ్ గరిష్ఠానికి చేరింది. బుధవారం డాలరుతో రూపాయి మారకం విలువ 90 మార్కు దాటింది. దీంతో దేశీయంగా వీటి ధరలు పెరిగాయి. దీనికితోడు యూఎస్ ఫెడ్ వడ్డీరేట్లు తగ్గిస్తుందన్న అంచనాలు కూడా అంతర్జాతీయ మార్కెట్‌లో ఫ్యూచర్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు పెరుగుదలకు కారణమని అనలిస్టులు విశ్లేషిస్తున్నారు. అంతర్జాతీయ విపణిలో స్పాట్ గోల్డ్ ఔన్సు 4,204 వద్ద ట్రేడవుతోంది. వెండి ఔన్సు 57.90 డాలర్ల వద్ద కొనసాగుతోంది. మధ్యాహ్నం ఒంటి గంట సమయానికి హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 10 గ్రాముల స్వచ్ఛమైన పసిడి రూ.1.32 లక్షలు పలుకుతుండగా.. కిలో వెండి రూ.1.83 లక్షలుగా ఉంది. గతంలో దేవుళ్ల బొమ్మలు, పూజా సామగ్రి, సంపన్నుల ఇళ్లల్లో పళ్లాలు, గ్లాసులకు వెండిని దేశీయంగా వినియోగించేవారు. కొవిడ్ తర్వాత పరిస్థితులు మారాయి. పారిశ్రామికంగా వెండి వినియోగం పెరిగింది. సౌర విద్యుత్ రంగం, విద్యుత్ కార్లు, మొబైల్స్ తదితర రంగాల నుంచి దీనికి డిమాండ్ పెరిగింది. దీనికితోడు చిన్న మదుపరులు పెట్టుబడి కోసం వెండిని కొనడం ప్రారంభించారు. ద్రవ్యోల్బణాన్ని తట్టుకునే శక్తి బంగారంతో పాటు వెండికీ ఉందని చెబుతుండటంతో, మదుపరుల్లో ఆసక్తి పెరుగుతోంది. దీంతో ఈటీఎఫ్‌లలో పెట్టుబడులు పెడుతున్నారు.

# 13 మంది కుటుం సభ్యలను కాల్చివేత



**హంతకుడికి బహిరంగ మరణం**

**బాలుడితో కాల్చి చంపించిన అఫ్ఘాన్ పోలీసులు**

**కాబూల్,డిసెంబర్3:** తాలిబాన్ పాలిత అఫ్ఘానిస్తాన్‌లోని కోస్ట్ ప్రాంతంలో ఒక సంచలన ఘటన చోటుచేసుకుంది. ఒక హంతకుడికి బహిరంగ శిక్ష అమలు చేయడంలో షాకింగ్ పనిచేశారు ఆఫ్ఘాన్ పోలీసులు. ఒకే ఫ్యామిలీకి చెందిన 13 మందిని దారుణంగా హత్య చేసిన నిందితుడు మంగల్‌ను, 13 ఏళ్ల బాలుడు చేత కాల్చి చంపించారు. శిక్షను స్థానిక స్పోర్ట్స్ స్టేడియంలో 80 వేల మంది ప్రజల ముందు అమలు చేశారు. అఫ్ఘాన్ సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు ఈ 'ఖిసాస్' అంటే ప్రతీకార శిక్ష జరిగింది. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం, మంగల్ 10 నెలల క్రితం అలీ షిర్ టెరెజియో జిల్లాల్లో నివశించే అబ్దుల్ రహ్మాన్.. అతని కుటుంబంలోని 12 మందిని తుపాకీతో కాల్చి చంపాడు. ఈ హత్యలకు అతనికి జీవిత ఖైదు శిక్ష పడింది. శిక్ష అమలు సమయంలో తాలిబాన్ అధికారులు కుటుంబంలో బతికున్న బాలుడు అబ్దుల్ రహ్మాన్ మంగల్‌కు క్షమాభిక్ష పెడతావా అని అడిగారు.. కానీ బాలుడు నిరాకరించడంతో, అతనికి తుపాకీ ఇచ్చి మంగల్‌పై మూడు రౌండ్ల కాల్పులు జరిపించారు. ఈ సందర్భంగా స్టేడియం భిడ్డు 'అల్లాహు అక్బర్' నినాదాలతో దద్ధరిల్లింది. కోస్ట్ పోలీస్ ప్రతినిధి ఈ ఘటనను ధృవీకరించారు. తాలిబాన్ పాలితంలో షరియా చట్టం కింద ఇలాంటి బహిరంగ శిక్షలు పెరుగుతున్నాయి. అయితే, అంతర్జాతీయ సమాజం ఈ శిక్షను 'అమానవీయమైనది, అత్యంత క్రూరమైనది' అని ఖండిస్తోంది.

# మరింతగా క్షీణించిన రూపాయి




**ముంబై,డిసెంబర్3:** యుఎస్ డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ కనిష్ట స్థాయికి పడిపోయింది. ఉదయం ట్రేడింగ్‌లో 6 పైసలు తగ్గి చరిత్రలో తొలిసారిగా 90.02కి చేరుకుంది. గ్రీన్‌బ్యాక్‌తో పోలిస్తే 89.96 వద్ద ప్రారంభమైన రూపాయి, రికార్డు స్థాయిలో 90.15కి చేరుకుంది. తరువాత కొంత కోలుకుని 90.02 వద్ద ట్రేడవుతోంది. ఇది దాని మునుపటి ముగింపు కంటే 6 పైసలు తగ్గింది. బ్యాంకులు అధిక స్థాయిలో యుఎస్ డాలర్లను నిరంతరం కొనుగోలు చేయడం, ఎఫ్‌ఐఐ ఇన్‌ఫ్లోలు కొనసాగడం దీనికి కారణమని చెబుతున్నారు. దేశీయ స్టాక్ మార్కెట్లలో, సెన్సెక్స్ 165.35 పాయింట్లు తగ్గి 84,972.92కు, నిఫ్టీ 77.85 పాయింట్లు తగ్గి 25,954.35కు చేరుకుంది. రూపాయి క్షీణత అకస్మాత్తుగా సంభవించలేదు. ఇది 2025 అంతటా క్రమంగా తగ్గుతూ వచ్చింది. అప్పుడప్పుడు తిరిగి పుంజుకునే సంకేతాలు వచ్చినప్పటికీ కొనసాగలేకపోయింది. 2025 ప్రారంభంలో రూపాయి బలహీనపడటం ప్రారంభమైంది. 2025 జనవరి మధ్య నాటికి, రూ.86.70కి పడిపోయింది. మార్చి 10న 30 పైసలు తగ్గి సుమారు రూ.87.25కి చేరుకుంది. సెప్టెంబర్‌లో ఇది ఆల్‌టైమ్ కనిష్ట స్థాయికి చేరుకుంది. దాదాపు రూ.88.79కి చేరుకుంది. నవంబర్ 21న రూ.89.49కి పడిపోయింది. నవంబర్ చివరిలో ఇది కోలుకునే సంకేతాలను చూపించింది. కొన్ని రోజుల్లో రూపాయి రూ.89.26- రూ.89.28 మధ్య ట్రేడవుతూ నిలిచింది. కానీ దీనిని నిలబెట్టుకోలేకపోయింది. డిసెంబర్ నాటికి ఇది 90 దాటి దిగువకు పడిపోయింది.

# లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా ఎంపిల ఆందోళన




**న్యూఢిల్లీ,డిసెంబర్3:** మోడీ ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా బుధవారం ప్రతిపక్ష ఎంపీలు పార్లమెంటు ఆవరణలో నిరసన చేపట్టారు. ఈ నిరసనలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీ, ఇండియా బ్లాక్ ఎంపీలు పాల్గొన్నారు. 'కార్పొరేట్ జంగిల్ రాజ్‌కి నో కార్మిక న్యాయానికి ఎస్' అని రాసిన బ్యానర్లు పట్టుకుని ప్రతిపక్ష ఎంపీలు నిరసన తెలిపారు.కాగా, పార్లమెంటు సమావేశాల రెండో రోజు కూడా ఎస్‌ఐఆర్‌పై చర్చించాలని ప్రతిపక్షాలు పట్టుబట్టడంతో.. కేంద్ర ప్రభుత్వం దీనిపై డిసెంబర్ 9న చర్చించేందుకు ఆమోదించింది. డిసెంబర్ 1 నుంచి 19 వరకు పార్లమెంటు శీతాకాల సమావేశాలు జరగనున్నాయి.

# కోహ్లీ, రుతురాజ్ గైక్వాడ్ స్వైరవిహారం

రాయ్‌పూర్‌లో దక్షిణాఫ్రికాతో జరుగుతున్న రెండో వన్డేలో రుతురాజ్‌గైక్వాడ్, విరాట్ కోహ్లీ సెంచరీలతో రెచ్చిపోయారు. మొదట్లో బ్యాటింగ్ చేయడానికి భారత్ బ్యాట్స్‌మెన్ కాస్త ఇబ్బంది పడ్డారు. అదే టైంలో సఫారీలు మాత్రం వైడ్‌ల రూపంలో పరుగులు సమర్పించుకోవడంతో భారత్‌పై ఒత్తిడి పడలేదు. అయితే 62 పరుగుల వద్ద భారత్ రెండు వికెట్లు కోల్పోయింది. అప్పుడు కోహ్లీకి గైక్వాడ్ జత కలిసి స్కోరు బోర్డును పరుగులు పెట్టించారు. ఈ మ్యాచ్‌లో రుతురాజ్ గైక్వాడ్ 77 బంతుల్లో సెంచరీ పూర్తి చేశాడు. 105 పరుగులు వద్ద అవుట్ అయ్యాడు. తర్వాత విరాట్ కోహ్లీ 90 బంతుల్లో సెంచరీ చేశాడు. తర్వాత స్కోరు పెంచే క్రమంలో 102 పరుగులకు అవుట్ అయ్యాడు. తన ఇన్నింగ్స్‌లో 7 ఫోర్‌లు, రెండు సిక్స్‌లు కొట్టాడు. మూడు మ్యాచ్‌ల ద్వైపాక్షిక సిరీస్‌లో భారత్ %జం% దక్షిణాఫ్రికా మధ్య జరుగుతున్న రెండవ 50 ఓవర్ల మ్యాచ్‌లో ఆడుతూ విరాట్ కోహ్లీ తన 53వ వన్డే సెంచరీని సాధించాడు. ఈ ఇన్నింగ్స్‌తో, అతను చరిత్రలో అత్యధిక వన్డే సెంచరీల రికార్డును తానే బద్దలు కొట్టాడు, 49 సెంచరీలతో రెండో స్థానంలో ఉన్న సచిన్ టెండూల్కర్ కంటే నాలుగు సెంచరీలు ముందంజలో ఉన్నాడు. ఈరోజు కోహ్లీ 90 బంతులు ఎదుర్కొని, రెగ్యులర్ స్ట్రైక్ రొటేషన్, హిట్టింగ్‌తో అద్భుతమైన సెంచరీ సాధించాడు. టాప్ 5లో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ మాత్రమే యాక్టివ్ ప్లేయర్లు, ఇప్పట్లో విరాట్ నెమ్మదించే సూచనలు కనిపించడం లేదు. అతను తన ఆటను ముగించే సమయానికి ఈ సంఖ్యను మరింత పెంచే అవకాశం ఉన్నట్టు స్పష్టమవుతోంది. మూడో స్థానంలో ఉన్న రోహిత్ కూడా తన సెంచరీల సంఖ్యను ఎంత పెంచినా మూడో స్థానం దాటి వెళ్లే అవకాశాలులేవు. రుతురాజ్ గైక్వాడ్ జాతీయ జట్టు తరపున తన తొలి సెంచరీని నమోదు చేయడం ద్వారా వ్యక్తిగత మైలురాయిని



చేరుకున్నాడు. ఇండియా %ూా% తరపున ఇంతకు ముందు సెంచరీలు చేశాడు, కానీ సీనియర్ జట్టు తరపున ఇది అతని తొలి సెంచరీ. న్యూ రాయ్‌పూర్‌లోని షహీద్ వీర్ నారాయణ్ సింగ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో 77 బంతుల్లో 12 ఫోర్లు, 2 సిక్సర్లు బాది ఈ ఘనతను సాధించాడు.ఈ చిరస్మరణీయ సెంచరీ సాధించడంలో, గైక్వాడ్ విరాట్ కోహ్లీతో కలిసి 150 పరుగుల భాగస్వామ్యాన్ని కూడా నెలకొల్పాడు. వీరు ఇద్దరూ కలిసి భారత్‌ను స్థిరమైన రన్‌రేటుతో భారత్ స్కోరు పెంచడంలో కీలక పాత్ర పోషించారు. ఈ పిచ్‌పై విజయం సాధించాలంటే 300 పరుగుల మార్కును దాటాల్సి ఉంటుంది. రాంచీలో జరిగిన తొలి %ాణ×% మ్యాచ్‌లో 350 పరుగుల లక్ష్యాన్ని ఇచ్చినా ప్రోటీస్ జట్టుకు గట్టి పోటీనిచ్చింది. గెలిస్తే భారత్‌కు సిరీస్ విజయం లభిస్తుంది, ఇది ఆస్ట్రేలియాతో జరిగిన 2-1 %ాణ×% సిరీస్‌ను కోల్పోయిన తర్వాత, దక్షిణాఫ్రికాతో జరిగిన 2-0 టెస్ట్ సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసిన తర్వాత కూడా వారికి మంచి బూస్ట్‌లా మారుతుంది.

# తిరిగి టీంలోకి వచ్చిన శుభ్‌మన్

## టీ20 సిరీస్‌కు ఇండియా జట్టు ప్రకటన

దక్షిణాఫ్రికాతో జరిగే ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌కు బీసీసీఐ భారత జట్టును ప్రకటించింది. మెడ గాయం కారణంగా దక్షిణాఫ్రికాతో జరిగే వన్డే సిరీస్‌కు దూరమైన వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తిరిగి జట్టులోకి వచ్చాడు. సూర్యకుమార్ యాదవ్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నారు. దక్షిణాఫ్రికా ప్రస్తుతం టీమిండియా వన్డేలు ఆడుతోంది. రెండో వన్డే రాయ్‌పూర్‌లో జరుగుతోంది. మూడో వన్డే ఆరో తేదీ విశాఖలో జరగనుంది. ఈ సిరీస్‌కు రాహుల్ జట్టుకు నాయకత్వం వహిస్తున్నాడు. భారత్, దక్షిణాఫ్రికా మధ్య జరిగే ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ డిసెంబర్ 9 నుంచి డిసెంబర్ 19 వరకు జరుగుతుంది. డిసెంబర్ 9 నుంచి ప్రారంభమయ్యే ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌కు బీసీసీఐ 15 మంది సభ్యుల భారత జట్టును ప్రకటించింది. 2025 ఆసియా కప్‌లో ఆడిన జట్టునే సెలక్టర్లు ఎంపిక చేశారు. వరుణ్ చక్రవర్తి, వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్ నలుగురు స్పిన్నర్లు. అదనంగా, 15 మంది సభ్యుల జట్టులో ముగ్గురు ఫాస్ట్ బౌలర్లు ఉన్నారు: జస్ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా. బ్యాటింగ్ విభాగంలో కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్, అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, జితేష్ శర్మ, సంజూ శాంసన్ ఉన్నారు. జితేష్, శాంసన్ ఇద్దరు వికెట్ కీపర్లు. దక్షిణాఫ్రికాతో జరిగే ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌కు భారత జట్టు – సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్, అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివం దూబే, అక్షర్ పటేల్, జితేష్ శర్మ, సంజు శాంసన్, జస్‌ప్రీత్ బుమ్రా, వరుణ్ చక్రవర్తి, అర్ష్‌దీప్



సింగ్, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా, వాషింగ్టన్ సుందర్ భారత్–దక్షిణాఫ్రికా మధ్య ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో తొలి మ్యాచ్ డిసెంబర్ 9న కటక్‌లో జరుగుతుంది. రెండో టీ20 మ్యాచ్ డిసెంబర్ 11న న్యూ చండీగఢ్‌లో, మూడో టీ20 మ్యాచ్ డిసెంబర్ 14న ధర్మశాలలో జరుగుతుంది. నాలుగో టీ20 మ్యాచ్ డిసెంబర్ 17న లక్నోలో, చివరి, ఐదవ టీ20 మ్యాచ్ డిసెంబర్ 19న అహ్మదాబాద్‌లో జరుగుతుంది.

# జోష్ ఇంగ్లిస్ అద్భుతమైన సెంచరీ

స్ట్రేలియా వర్సెస్ ఇంగ్లాండ్ మధ్య యాషెస్ సిరీస్‌లో రెండవ టెస్ట్ గబ్బాలో జరుగుతుంది. ఇది డే-నైట్ టెస్ట్ అవుతుంది. దీని కోసం ఆస్ట్రేలియా జట్టులో మార్పు ఉంది. జట్టులోని టాప్ ఆర్డర్‌లో ఉస్మాన్ ఖవాజాను తొలగించడం వల్ల ఈ మార్పు జరిగింది. గబ్బాలో జరగనున్న డే-నైట్ టెస్ట్‌లో ఉస్మాన్ ఖవాజా స్థానంలో, ఈ సంవత్సరం జనవరిలో 10 ఏళ్ల చరిత్రను పునరావృతం చేసిన బ్యాట్స్‌మన్‌ను జట్టులో చేర్చారు. రెండవ టెస్ట్‌లో ఆస్ట్రేలియా జట్టులో భాగమైన జోష్ ఇంగ్లిస్ గురించి మనం మాట్లాడుతున్నాం.ఈ ఏడాది జనవరిలో జోష్ ఇంగ్లిస్ తన టెస్ట్ అరంగేట్రం చేశాడు. శ్రీలంక పర్యటనలో అతని అరంగేట్రం జరిగింది. అక్కడ అతను గాలేలో తన మొదటి టెస్ట్‌లో అద్భుతమైన సెంచరీ సాధించాడు. దీంతో 10 సంవత్సరాల రికార్డును బద్దలు కొట్టాడు. 2015లో ఆడమ్ వోగ్స్ తర్వాత, టెస్ట్ అరంగేట్రంలో సెంచరీ సాధించిన రెండవ ఆస్ట్రేలియా బ్యాట్స్‌మన్‌గా జోష్ ఇంగ్లిస్ నిలిచాడు.జనవరి 2025లో టెస్ట్ అరంగేట్రం చేసిన జోష్ ఇంగ్లిస్, ఆరు నెలల తర్వాత టెస్ట్ జట్టులోకి తిరిగి రావడంతో డిసెంబర్ 2025లో మరోసారి ముఖ్యాంశాల్లోకి వచ్చాడు. జూన్ 2025లో తన చివరి టెస్ట్ ఆడిన జోష్ ఇంగ్లిస్, డిసెంబర్ 2025లో జరగనున్న డే-నైట్ టెస్ట్‌లో ఆడుతున్నట్లు కనిపించవచ్చు. ఉస్మాన్ ఖవాజా స్థానంలో అతన్ని జట్టులోకి తీసుకున్నారు. కానీ అతను మిడిల్ ఆర్డర్‌లో బ్యాటింగ్ చేసే అవకాశం ఉంది.జోష్ ఇంగ్లిస్ టెస్ట్ రికార్డు అద్భుతంగా ఉంది. అతను ఇప్పటివరకు ఆడిన మూడు టెస్ట్‌లలో నాలుగు



ఇన్నింగ్స్‌లలో 119 పరుగులు, 1 సెంచరీ చేశాడు. ఈ కాలంలో అతని సగటు 29.75గా ఉంది. రెండవ టెస్ట్ జట్టులో ఇంగ్లిస్ చేరికను తాత్కాలిక కెప్టెన్ స్టీవ్ స్మిత్ స్వయంగా ధృవీకరించాడు. ఇంగ్లిస్ తన కెప్టెన్ నమ్మకాన్ని నిలబెట్టుకుంటాడా లేదా అనేది మ్యాచ్ సమయంలో మాత్రమే తెలుస్తుంది.ఇదిలా ఉండగా, ఉస్మాన్ ఖవాజా వెన్నునొప్పితో బాధపడుతున్నారని, దీని కారణంగా అతను రెండో టెస్ట్ నుంచి వైదొలిగాడని తెలుస్తోంది. గాయం ఉన్నప్పటికీ, ఖవాజా జట్టుతోనే ఉంటాడని, తన పునరావాసాన్ని కొనసాగిస్తాడని క్రికెట్ ఆస్ట్రేలియా పేర్కొంది.

# ఎవరైనా దేశవాలీలో ఆడాల్సిందే

టీమిండియా మాజీ సారథులు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఇద్దరికీ బీసీసీఐ చాలా క్లియర్ మెసేజ్ పంపింది. వారి ఫామ్ అద్భుతంగా ఉన్నా, ఫిట్‌నెస్ మెరుగుపడినా.. జాతీయ జట్టుకు ఆడనప్పుడు తప్పకుండా దేశవాళీ క్రికెట్‌లో తమ రాష్ట్ర జట్లకు ప్రాతినిధ్యం వహించాల్సిందేనని బోర్డు కరాఖండీగా చెప్పింది. ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ నేతృత్వంలో వచ్చిన ఈ కఠిన నిర్ణయం.. అత్యుత్తమ ఆటగాళ్లకు కూడా వర్తించనుంది. టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత, చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్, కోచ్ గౌతమ్ గంభీర్.. రోహిత్ శర్మకు ఒక విషయం స్పష్టం చేశారు. అదేంటంటే, 2027 ఐసీసీ వన్డే వరల్డ్ కప్ జట్టులో స్థానం నిలబెట్టుకోవాలంటే, విజయ్ హజారే ట్రోఫీలో కచ్చితంగా ఆడాల్సిందేనని ఆదేశించారు. ఈ ఆదేశాల మేరకు రోహిత్ శర్మ రాబోయే విజయ్ హజారే ట్రోఫీ సీజన్‌కు ముంబై క్రికెట్ అసోసియేషన్‌కు తన లభ్యతను ధృవీకరించినట్లు రిపోర్టులు చెబుతున్నాయి. గతంలో బార్డర్–గవాస్కర్ ట్రోఫీకి ముందు, ఇదే పాలసీలో భాగంగా రోహిత్, విరాట్ కోహ్లీ ఇద్దరూ రంజీ ట్రోఫీలో కూడా ఆడాల్సి వచ్చింది. ఈ దేశవాళీ క్రికెట్ పాలసీకి విరాట్ కోహ్లీ కూడా లొంగక తప్పలేదు. ఢిల్లీ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు కోహ్లీ విజయ్ హజారే ట్రోఫీలో ఢిల్లీ తరపున ఆడటానికి సిద్ధంగా ఉన్నట్లు అధికారికంగా ప్రకటించారు. కోహ్లీ గ్రూప్ దశలోని నాలుగు మ్యాచ్‌ల్లో ఆడనున్నాడు. ఢిల్లీ జట్టు డిసెంబర్ 24 నుంచి ప్రారంభమయ్యే ఈ టోర్నీలో తమ మొదటి మ్యాచ్‌ను ఆంధ్రతో అలూర్‌లో ఆడనుంది. దాదాపు 15 ఏళ్ల తర్వాత కోహ్లీ విజయ్ హజారే ట్రోఫీలో ఆడటం ఇదే మొదటిసారి కానుంది. ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్ (రోహిత్), %=జదీ% (కోహ్లీ) కెప్టెన్‌లుగా తరచూ తలపడే ఈ ఇద్దరు దిగ్గజాలు, దాదాపు 15 ఏళ్లలో దేశవాళీ క్రికెట్‌లో ఒకరిపై ఒకరు ఆడలేదు. ఈసారి విజయ్ హజారే ట్రోఫీలో రోహిత్ (ముంబై), కోహ్లీ (ఢిల్లీ) గ్రూపులు వేరుగా ఉన్నప్పటికీ, వారి జట్లు కనుక నాకౌట్ రౌండ్స్‌కు చేరుకుంటే, ఈ ఇద్దరు భారత వెటరన్స్ ఒకరిపై ఒకరు తలపడే అద్భుతమైన అవకాశం ఉంది. ఈ పోరు కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ దేశవాళీ టోర్నమెంట్‌లోకి రోహిత్ శర్మ మరింత బలమైన ఆటగాడిగా తిరిగి వస్తున్నాడు. ఆస్ట్రేలియా పర్యటనకు ముందు దాదాపు 11 కిలోల బరువు తగ్గి, ఫిట్‌నెస్‌ను గణనీయంగా మెరుగుపరుచుకున్న రోహిత్ మరింత చురుకుగా కనిపిస్తున్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌కు తిరిగి వచ్చిన తర్వాత ఆడిన 4 మ్యాచ్‌ల్లో 86.33 సగటుతో ఏకంగా 259 పరుగులు చేసి, భారత్‌కు అత్యధిక స్కోరర్‌గా నిలిచాడు.

# మోహిత్ శర్మ క్రికెట్‌కు వీడ్కోలు



టీమిండియా వెటరన్ పేసర్ మోహిత్ శర్మ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. అంతర్జాతీయ క్రికెట్‌తో పాటు అన్ని ఫార్మాట్స్‌కు అధికారికంగా రిటైర్మెంట్ ప్రకటిస్తున్నానని తెలిపాడు. బుధవారం ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్ ద్వారా 37 ఏళ్ల మోహిత్ శర్మ తన నిర్ణయాన్ని వెల్లడించాడు.'ఈ రోజు నేను అన్ని ఫార్మాట్లకు వీడ్కోలు పలుకుతున్నాను. హర్యానాకు ప్రాతినిధ్యం వహించడం నుంచి భారత్ జెర్సీ ధరించి ఐపీఎల్ ఆడేవరకు సాగిన నా ప్రయాణం నాకు దక్కిన వరం.'అని మోహిత్ శర్మ పేర్కొన్నాడు. మోహిత్ శర్మ రిటైర్మెంట్‌పై తన చివరి ఐపీఎల్ టీమ్ ఢిల్లీ క్యాపిటల్స్ స్పందించింది. 'మీ బ్యాక్-ఆఫ్-ది-హ్యాండ్ స్లోయర్ బంతులతో డెత్ ఓవర్లలో బౌలింగ్‌ను విప్లవాత్మకం చేశారు. గొప్ప కెరీర్‌కు అభినందనలు, మోహిత్ భాయ్' అని ప్రశంసించింది.అంతర్జాతీయ క్రికెట్‌లో మోహిత్ శర్మ సుదీర్ఘ కాలం ఆడకపోయినప్పటికీ బౌలర్‌గా తనదైన ముద్ర వేసుకున్నాడు. హర్యానాతో దేశవాళీ క్రికెట్ కెరీర్ ప్రారంభించిన మోహిత్ శర్మ.. భారత్‌కు కూడా ప్రాతినిధ్యం వహించాడు. కానీ ఐపీఎల్ 2013లో చెన్నై సూపర్ కింగ్స్ తరపున మెరుగైన ప్రదర్శన చేయడంతోనే అతనికి గుర్తింపు లభించింది. ముఖ్యంగా డెత్ ఓవర్ల స్పెషలిస్ట్‌గా అతనికి ప్రత్యేక గుర్తింపు ఉంది. భారత్ తరఫున 2013లో జింబాబ్వేతో జరిగిన వన్డే మ్యాచ్‌తో మోహిత్ శర్మ అరంగేట్రం చేశాడు. 2015 వన్డే ప్రపంచకప్ జట్టులో సభ్యుడిగా ఉన్నాడు. భారత్ తరఫున 26 వన్డేలు ఆడి 31 వికెట్లు, 6 టీ20ల్లో 6 వికెట్లు తీసాడు. 2015లోనే మోహిత్ శర్మ అంతర్జాతీయ కెరీర్ ముగిసింది. ఆ తర్వాత అతనికి అవకాశాలు రాలేదు. చివరిసారిగా అతను సౌతాఫ్రికాతో 2015లో వన్డే మ్యాచ్ ఆడాడు. ఐపీఎల్‌లో మోహిత్ శర్మ చెన్నై సూపర్ కింగ్స్ (2013-2015, 2019), పంజాబ్ కింగ్స్ (2016-2018), ఢిల్లీ క్యాపిటల్స్ (2020), గుజరాత్ టైటాన్స్ (2023-2024) తరఫున ఆడాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌కు ప్రాతినిధ్యం వహించాడు. ఐపీఎల్‌లో మొత్తం 120 మ్యాచ్‌లు ఆడిన మోహిత్.. 134 వికెట్లు పడగొట్టాడు.

# హార్దిక్ సెల్ఫీ కోసం గ్రౌండ్‌లోకి దూసుకెళ్లిన అభిమాని



టీమ్‌ఇండియా ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్య సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీతో క్రికెట్‌లోకి రీ ఎంట్రీ ఇచ్చాడు. రెండు నెలల విరామం తర్వాత బరిలోకి దిగిన హార్దిక్ వచ్చీ రావడంతోనే అదిరే ఇన్నింగ్స్ ఆడాడు. ఈ టోర్నీలో బరోడాకు ప్రాతినిధ్యం వహిస్తున్న హార్దిక్ 42 బంతుల్లోనే 77లి పరుగులతో అదిరే ఇన్నింగ్స్‌తో సత్తా చాటాడు. దీంతో టీమ్‌ఇండియా ఫ్యాన్స్ ఫుల్ ఖుషీగా ఉన్నారు. హైదరాబాద్ ఉప్పల్ స్టేడియం వేదికగా మంగళవారం బరోడా– పంజాబ్ మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లోనే హార్దిక్ కమ్‌బ్యాక్ ఇచ్చాడు. తొలుత బ్యాటింగ్ చేసిన పంజాబ్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 222 పరుగులు చేసింది. ఈ భారీ లక్ష్యాన్ని బరోడా 19.1 ఓవర్లలోనే మూడు వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఛేదనలో హార్దిక్ పాండ్య (77లి పరుగులు, 42 బంతుల్లో 7 ఫోర్లు, 4 సిక్స్‌లు) చెలరేగి ఆడాడు. ఛేదనలో ఓపెనర్లు విష్ణు సోలంకి (43 పరుగులు, 21 బంతుల్లో),శాశ్వత్ రావత్ (31పరుగులు, 18 బంతుల్లో) శుభారంభం అందించారు. వన్‌డౌన్ బ్యాటర్ శివాలిక్ వర్మ (47బీ 31 బంతుల్లో) రాణించాడు.మ్యాచ్ జరుగుతుండగా అభిమానులు హార్దిక్ కోసం పలుమార్లు గ్రౌండ్‌లోకి దూసుకెళ్లారు. మ్యాచ్ చూస్తుండగానే సడెన్‌గా వారు, సెక్యూరిటీలను తప్పించుకొని గ్రౌండ్‌లోకి ప్రవేశించారు. వెంటనే సెక్యూరిటీ గార్డులు, పోలీసులు వచ్చి వారిని అదుపులోకి తీసుకున్నారు. ఈ గందరగోళంలోనే హార్దిక్ తన అభిమానులకు సెల్ఫీ ఇచ్చాడు. అనంతరం ఆ ఇద్దరిని పోలీసులు బయటకు తీసుకెళ్లారు.అయితే ఈ సెప్టెంబర్‌లో దుబాయ్ వేదికగా జరిగిన ఆసియా కప్ టోర్నీలో హార్దిక్ గాయపడ్డాడు. దీంతో దాదాపు రెండున్నర నెలలు ఆటకు దూరమయ్యాడు. మళ్లీ ఇవాళే గ్రౌండ్‌లోకి దిగాడు. విరామం తర్వాత రీ ఎంట్రీ ఇచ్చినా, గాయం ప్రభావం కనిపించకుండా హార్దిక్ తనదైన శైలిలో బ్యాటింగ్ చేశాడు. అదిరే ఆటతీరుతో ప్రేక్షకులను ఆకట్టుకున్నాడు. ఇక ఇదే నెలలో సౌతాఫ్రికాతో జరగనున్న టీ20 సిరీస్‌తో హార్దిక్ టీమ్‌ఇండియాలోకి రానున్నాడు.

## గంభీర్ నాపై ఫుల్ ప్రెజర్

# పెట్టేస్తున్నాడు..

రాయ్‌పూర్ వేదికగా దక్షిణాఫ్రికాతో జరగనున్న రెండో వన్డే మ్యాచ్‌కు ముందు, భారత యువ బ్యాటర్ తిలక్ వర్మ తన ఆత్మవిశ్వాసాన్ని పెంచడంలో కోచ్ గౌతమ్ గంభీర్ పాత్ర గురించి కీలక విషయాలను పంచుకున్నాడు. ప్రాక్టీస్‌లో గంభీర్ వ్యూహం గౌతమ్ గంభీర్ తనను ప్రాక్టీస్ సెషన్లలో ఉద్దేశపూర్వకంగా ఒత్తిడికి గురిచేస్తారని తిలక్ వర్మ తెలిపాడు. "గౌతమ్ సర్ నాకు ఎప్పుడూ ఆత్మవిశ్వాసాన్ని ఇస్తారు. నా దగ్గర నైపుణ్యం ఉందని, అన్ని ఫార్మాట్లలో రాణించగలనని చెబుతుంటారు. అయితే, మ్యాచ్‌లలో ఒత్తిడిని ఎలా ఎదుర్కోవాలో నేర్చుకునేందుకు ఆయన ప్రాక్టీస్ సెషన్లలోనే నాపై ఒత్తిడి తెస్తారు. నా సామర్థ్యంపై నమ్మకం ఉండటంతో ఆయన ఎప్పుడూ నాకు సవాళ్లు విసురుతుంటారు. ఆ మద్దతు నాకు చాలా విలువైనది," అని తిలక్ వర్మ పేర్కొన్నాడు. సీనియర్ ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలతో కలిసి ఆడటం తన ఆత్మవిశ్వాసాన్ని రెట్టింపు చేస్తుందని తిలక్ వర్మ చెప్పాడు. "రోహిత్ భాయ్, విరాట్ భాయ్ జట్టులో ఉంటే కాన్ఫిడెన్స్ లెవల్స్ పూర్తిగా వేరుగా ఉంటాయి. వారి వద్ద అపారమైన అనుభవం, జ్ఞానం ఉన్నాయి. వారి నుంచి సాధ్యమైనంత ఎక్కువ నేర్చుకోవడానికి ప్రయత్నిస్తాను," అని ఆయన అన్నాడు. ముఖ్యంగా విరాట్ కోహ్లీ ఫిట్‌నెస్, వికెట్ల మధ్య పరుగెత్తే తీరు గురించి ఆయనతో ఎక్కువగా చర్చిస్తానని తిలక్ తెలిపాడు. విరాట్ కోహ్లీలోని తీవ్రత అద్భుతమని, ఆయనతో కలిసి బ్యాటింగ్ చేయడం, వికెట్ల మధ్య పరుగెత్తడం తనకు ఎంతో ఇష్టమని పేర్కొన్నాడు. రాంచీలో జరిగిన మొదటి వన్డేలో భారత్ 17 పరుగుల తేడాతో విజయం సాధించి, మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0 ఆధిక్యంలో నిలిచింది. ఈ మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ తన 52వ వన్డే సెంచరీతో రికార్డు సృష్టించగా, రోహిత్ శర్మ అర్ధశతకంతో రాణించాడు. బుధవారం రాయ్‌పూర్‌లో జరగనున్న రెండో వన్డేలో గెలిచి సిరీస్‌ను కైవసం చేసుకోవాలని భారత్ భావిస్తోంది.


# ప్రియాంక చోప్రాకు కల్కిలో ఆఫర్?



ప్రపంచవ్యాప్తంగా స్టార్‌డమ్ సంపాదించిన గ్లోబల్ ఐకాన్ ప్రియాంక చోప్రాకు తెలుగు ప్రేక్షకులలోను ప్రత్యేక గుర్తింపు ఉంది. మోడల్‌గా కెరీర్ ప్రారంభించి, ఆ తర్వాత బాలీవుడ్ నుంచి హాలీవుడ్ వరకు తనదైన ముద్ర వేసుకున్న ఆమె మహేష్ బాబు- ఎస్.ఎస్.రాజమౌళి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ చిత్రం వారణాసిలో మందాకిని అనే కీలక పాత్రలో కనిపించనున్నారు. మహేష్ బాబు కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాకు కీరవాణి సంగీతం అందిస్తున్నారు. ఈవెంట్‌లో ప్రియాంక తన లుక్‌తో ఆకట్టుకుంది. అయితే ఒకవైపు వారణాసి చిత్రం చేస్తున్న ప్రియాంక చోప్రా ఇప్పుడు మరో తెలుగు సినిమాకి సైన్ చేసిందని అంటున్నారు. నాగ్ అశ్విన్ దర్శకత్వంలో తెరకెక్కనున్న కల్కి 2 కోసం ఆమెని సంప్రదించగా దానికి ప్రియాంక గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని అంటున్నారు. కల్కి తొలి పార్ట్‌లో నటించిన దీపికా పదుకొణెళి పలు కారణాల వలన తప్పుకోవడంతో ఆ స్థానంలో ప్రియాంకని తీసుకుంటున్నట్టు టాక్.సీక్వెల్‌లో కమల్ హాసన్ విలన్‌గా కనిపించి తన నటనతో ప్రేక్షకుల మైండ్ బ్లాక్ చేయనున్నాడు. సినిమాపై అంచనాలు భారీగానే ఉన్నాయి. మరి ప్రియాంక ఇందులో నటించనుందని వస్తున్న వార్తలలో నిజం ఎంత ఉందనేది తెలియాల్సి ఉంది. 2000లో మిస్ వరల్డ్‌గా కిరీటాన్ని గెలుచుకున్న ప్రియాంక, తర్వాత హిందీ చిత్రాల్లో వరుస విజయాలు సాధించారు. ఫ్యాషన్ చిత్రంతో జాతీయ ఉత్తమ నటి అవార్డును గెలుచుకుని దేశవ్యాప్తంగా ప్రశంసలు పొందారు. ఆ తర్వాత హాలీవుడ్‌లో క్వాంటికో, బేవాచ్, సిటాడెల్ వంటి ప్రాజెక్టులతో అంతర్జాతీయ స్థాయిలో స్టార్‌డమ్ సంపాదించారు. రామ్ చరణ్‌తో కలిసి ఆమె నటించిన జంజీర్ రీమేక్‌తో టాలీవుడ్ ప్రేక్షకులకు సుపరిచితురాలయ్యారు. ఆ చిత్రం తెలుగులో తుఫాన్‌గా విడుదలైంది.

# సమంతకు నిడుమోరు గృహంలోకి ఆహ్వానం

## ఎమోషనల్ పోస్ట్ పంచుకున్న రాజ్ సోదరి శీతల్



అగ్ర కథానాయిక సమంత, దర్శకుడు రాజ్ నిడిమోరు జంటకు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ఇక డిసెంబర్ 2న సమంతకు అత్త వారింట్లో గ్రాండ్ వెల్‌కమ్ లభించింది. ఈ మేరకు రాజ్ సోదరి శీతల్ ఈ జంటకు విషెస్ చెబుతూ ఒక ఎమోషనల్ నోట్ పంచుకున్నారు. నిడిమోరు ఫ్యామిలీలోకి సమంతను ఆహ్వానిస్తూ ఎప్పుడూ ఆమెకు అండగా ఉంటానని అన్నారు. ప్రస్తుతం ఈ ఫ్యామిలీ ఫొటోను అభిమానులు షేర్ చేస్తున్నారు. ఆనందంతో మాటలు రావడం లేదు. గొప్ప భక్తుడు ఆర్తితో నిండిన హృదయంతో శివలింగాన్ని ఆలింగనం చేసుకుంటే ఎంత ఆనందంగా ఉంటాడో ఈరోజు నేను అలా ఉన్నాను. ఆనందబాష్పాలతో నా హృదయం ఉప్పొంగుతోంది. నేడు మా కుటుంబం పరిపూర్ణమైంది. సమంత- రాజ్ ఒకరినొకరు అర్థం చేసుకుంటూ ముందుకుసాగుతుండడం చూసి మాకెంతో గర్వంగా ఉంది. ఒకరిపై ఒకరికి గౌరవం, నిజాయతీతో రెండు హృదయాలు ఒకే మార్గాన్ని ఎంచుకున్నప్పుడు వారి జీవితం ప్రశాంతతో నిండిపోతుంది. మేము వీరికి ఎప్పుడూ అండగా ఉంటాము‘ అని రాసుకొచ్చారు. ఈషా ఫౌండేషన్‌కు ఆమె ధన్యవాదాలు తెలిపారు.



# ఐటమ్ సాంగ్‌లతో పూజ అదుర్స్

## అల్లు అర్జున్-అట్లీ సినిమాలో ఛాన్స్ వచ్చినట్లు ప్రచారం

తెలుగు సినీ పరిశ్రమలో ఒకప్పుడు టాప్ హీరోలందరి సరసన వరుసగా నటించి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న పూజా హెగ్డే, గత కొన్నేళ్లుగా ఇబ్బందులు ఎదుర్కొంటుంది. ఆమె నటించిన కొన్ని పెద్ద సినిమాలు ఆశించిన స్థాయిలో ఆడకపోయినా స్టార్ ఇమేజ్ ఏమాత్రం తగ్గలేదు. గ్లామర్, డాన్స్, స్క్రీన్ ప్రెజెన్స్ లాంటి అంశాల్లో పూజాతో సరితూగే వారు లేరని చెప్పాలి. అల్లు అర్జున్, మహేశ్ బాబు, జూనియర్ ఎన్టీఆర్, ప్రభాస్, రామ్ చరణ్ వంటి అగ్రనటులతో నటించటం ఆమె కెరీర్‌కే ప్రత్యేక గుర్తింపునిచ్చింది వరుస ఫ్లాప్‌ల వల్ల లీడ్ రోల్స్ తగ్గినా, పూజా మాత్రం వెనక్కి తగ్గలేదు. హీరోయిన్‌గా కాకపోయినా, స్పెషల్ సాంగ్స్, స్పెషల్ రోల్స్ చేసుకుంటూ తన స్టార్ ప్రెజెన్స్‌ను కొనసాగించాలని నిర్ణయించుకుంది. 'కూలీ' సినిమాలో 'మౌనిక' సాంగ్ విజయంతో పూజా మరోసారి హాట్ టాపిక్‌గా మారింది. ఆమె డాన్స్, లుక్స్, గ్లామర్ ఆ పాటను దక్షిణాది వ్యాప్తంగా వైరల్ చేశాయి. ఈ సాంగ్ హిట్ తర్వాత పూజాకు స్పెషల్ సాంగ్ ఆఫర్లు వరుసగా వస్తున్నాయి. ఇండస్ట్రీ టాక్ ప్రకారం, అల్లు అర్జున్, అట్లీ కాంబినేషన్‌లో రూపొందుతున్న భారీ ప్రాజెక్ట్‌లోని ప్రత్యేక గీతం కోసం పూజా హెగ్డేను ఫైనల్ చేసినట్లు సమాచారం. ఈ సాంగ్ కోసం ఆమెకు రూ.5 కోట్లు పారితోషికం ఆఫర్ చేసినట్లు టాలీవుడ్ సర్కిల్స్‌లో గుసగుసలు వినిపిస్తున్నాయి.. ఒక ఐటెమ్ సాంగ్‌కి ఇది అరుదైన భారీ రేమ్యునరేషన్. ఇది పూజా మార్కెట్ ఇంకా బలంగానే ఉందని మరోసారి నిరూపిస్తోంది. సినిమా అవకాశాలు తగ్గినా, సోషల్ మీడియాలో మాత్రం పూజా హాట్ ఫేవరెట్. 2010లో మిస్ ఇండియా పోటీలో రెండోస్థానం సాధించి గ్లామర్ రంగంలోకి అడుగుపెట్టిన పూజా హెగ్డే 2012లో తమిళం 'ముగమూడి' ద్వారా సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చింది. 2014లో వరుణ్ తేజ్ సరసన 'ముకుంద' తో టాలీవుడ్‌కి పరిచయం కాగా, ఆ తర్వాత 'ఒక లైలా కోసం', బాలీవుడ్‌లో 'మోహెంజో దారో' వంటి సినిమాలతో ప్రయాణం కొనసాగించింది. ప్రస్తుతం ఆమె ప్రధాన పాత్రలకంటే స్పెషల్ సాంగ్‌లపైనే దృష్టి పెడుతుంది. స్పెషల్ సాంగ్‌లతో తన మార్కెట్‌ను తిరిగి పదిలం చేసుకుంటున్న పూజా, త్వరలోనే మళ్లీ స్టార్ హీరోల సరసన హీరోయిన్‌గా కనిపించే అవకాశాలు బలంగా ఉన్నాయని టాక్.



# కార్తీ...తెలుగులో అన్నగారు వస్తారు

**స్టార్ నటుడు కార్తీ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం వా వాతియార్ . తెలుగులో ఈ చిత్రం అన్నగారు వస్తారు అనే పేరుతో విడుదల కాబోతుంది. నలన్ కుమారస్వామి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో కృతి శెట్టి కథానాయికగా నటిస్తుండగా.. సత్యరాజ్, రాజ్‌కిరణ్, జిఎం సుందర్ తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. స్టూడియో గ్రీన్ పతాకంపై కెఇ జ్ఞానవేల్ రాజా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రం నుంచి తాజాగా విడుదల తేదీని ప్రకటించింది చిత్రబృందం. ఈ సినిమాను డిసెంబర్ 12న తమిళంతో పాటు తెలుగులో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సినిమాలో కార్తీ పోలీస్ పాత్రలో నటించబోతున్నట్లు తెలుస్తుంది. మరోవైపు కార్తీ సర్దార్ 2ని కూడా విడుదలకు సిద్ధం చేస్తున్నాడు.**





# ఐఎండీబీ 2025 పాప్యులర్ స్టార్స్

## : జాబితాలో టాలీవుడ్‌కు నిరాశ.. టాప్‌లో బాలీవుడ్ కుర్రాళ్లు!




సినిమా రేటింగ్స్, రివ్యూలకు అత్యంత ప్రామాణిక వేదికగా భావించే ఇంటర్నెట్ మూవీ డేటా బేస్ (ఐఎండీబీ) ఈ ఏడాదికి గాను మోస్ట్ పాప్యులర్ భారతీయ తారల జాబితాను విడుదల చేసింది. ప్రతి ఏడాదిలాగే ఈసారి కూడా విడుదలైన ఈ లిస్ట్ సినీ అభిమానుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. అయితే, ఈ జాబితాలో తెలుగు చిత్ర పరిశ్రమ నుంచి ఒక్క నటుడికి కూడా స్థానం లభించకపోవడం గమనార్హం.ఐఎండీబీ విడుదల చేసిన వివరాల ప్రకారం ఈ ఏడాది పాప్యులర్ స్టార్స్ జాబితాలో 'సైయారా' సినిమాతో విజయం అందుకున్న బాలీవుడ్ యువ నటులు అహన్ పాండే, అనిత్ పడ్డా వరుసగా తొలి రెండు స్థానాల్లో నిలిచారు. 'కూలీ' చిత్రంలో ప్రత్యేక పాత్రలో కనిపించిన అగ్ర నటుడు ఆమిర్ ఖాన్ మూడో స్థానాన్ని దక్కించుకున్నారు. 'హోమ్ బౌండ్' సినిమాతో మెప్పించిన ఇషాన్ ఖట్టర్ నాలుగో స్థానంలో, 'బ్యాడ్స్ ఆఫ్ బాలీవుడ్' ఫేమ్ లక్ష్య ఐదో స్థానంలో నిలిచారు. ఇక దక్షిణాది నుంచి రష్మిక మందన్న ఆరో స్థానంలో నిలవగా, 'లోక' చిత్రంతో ఆకట్టుకున్న కళ్యాణి ప్రియదర్శన్ ఏడో స్థానాన్ని కైవసం చేసుకున్నారు. 'ధడక్' సినిమా నటనకు గాను తృప్తి డిమ్రీ ఎనిమిదో స్థానం, రుక్మిణి వసంత్ తొమ్మిదో స్థానం, కన్నడ నటుడు రిషబ్ శెట్టి పదో స్థానంలో నిలిచారు.




# దురంధర్ మూవీపై సద్దుమణిగిన వివాదం

బాలీవుడ్ నటుడు రణ్‌వీర్ సింగ్ హీరోగా రాబోతున్న తాజా చిత్రం 'ధురంధర్' పై తలెత్తిన వివాదంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ సినిమా కథకు, అమరుడైన మేజర్ మోహిత్ శర్మ జీవితానికి ఎటువంటి సంబంధం లేదని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ స్పష్టం చేసింది. మేజర్ మోహిత్ శర్మ జీవిత చరిత్ర ఆధారంగా తమ అనుమతి లేకుండా ఈ సినిమాను తెరకెక్కించారంటూ ఆయన తల్లిదండ్రులు కొద్ది రోజుల క్రితం ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. మీడియాతో పాటు, సోషల్ మీడియాలోనూ ఈ సినిమా మేజర్ మోహిత్ శర్మ జీవితాధారంగానే తెరకెక్కిందన్న చర్చ జరిగిందని, దీనిపై చిత్ర బృందం తమను సంప్రదించడం గానీ, స్పందించడం గానీ చేయలేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ కారణంగా, సినిమాను తమకు ప్రత్యేకంగా చూపించాలని, అప్పటివరకు విడుదలను నిలిపివేయాలని వారు కోర్టును అభ్యర్థించారు. దీంతో ఢిల్లీ హైకోర్టు ఆదేశాల మేరకు ఈ సినిమాను పునః పరిశీలించింది.పునః పరిశీలన అనంతరం 'ధురంధర్' చిత్రం కేవలం ఒక కాల్పనిక కథ అని, ఇది మేజర్ మోహిత్ శర్మ జీవితాన్ని ఆధారంగా చేసుకుని రూపొందించబడలేదని కోర్టుకు నివేదించింది. దీంతో ఈ సినిమాపై ఉన్న వివాదం తాత్కాలికంగా సద్దుమణిగినట్లు అయింది.